నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నల్లగొండ
గురువారం | ఫిబ్రవరి 15, 2024 | www.navatelangana.com

ఎంపీడీవోకు వీడ్కోలు సన్మానం

నవతెలంగాణ - నార్కట్‌పల్లి



మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పనిచేసి సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరువు కు బదిలీపై వెళ్లిన ఎంపీడీవో గుండగోని యాదగిరి గౌడ్‌కు బుధవారం మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ కార్యాలయ సిబ్బంది సహకారంతో మండలానికి జిల్లాలో ప్రత్యేక స్థానం లభించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ పాలమోహన్, కార్యాలయ పర్యవేక్షకులు ప్రదీప్ కుమార్, పంచాయితీ కార్యదర్శులు ఎండి . సూ భానుద్దీన్ , వెంకన్న, అలంధర్ రెడ్డి రమేష్ వేముల గీతాంజలి , స్వరూప, కంప్యూటర్ ఆపరేటర్లు నరసింహ, రమేష్ పాల్గొన్నారు.

ఆటో కార్మికునికి ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ -మిర్యాలగూడ



పట్టణంలోని కలాల్వాడి కి చెందిన కోళ్ల రాము ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం స్వతంత్ర ప్రజా పోరు సమితి అనుబంధం సంఘమైన ఇండిపెండెంట్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో రూ.10 వేలు విలువచేసే నిత్యావసర వస్తువులను ఆ సమితి వ్యవస్థాపక జాతీయ చైర్మెన్ జిల్లా రవి అందజేశారు. ఈ కార్యక్రమంలో బంటు శేఖర్, పేరపాక శ్రీను, జాన్ సల్మాన్, బాబా, ఖదీర్, రఫీ, వెంకట్, శ్రీను, మల్లయ్య, రమేష్, సైదులు, గోపి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

చెరువుగట్టు బ్రహ్మోత్సవాలకు.. వేళాయెరా



- 14నుంచి 21 వరకు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి జాతర
- 17వ తేదీ తెల్లవారుజామున స్వామి వారి కళ్యాణం, 19న అగ్నిగుండాలు
- ముస్తాబు.. అయినా చెరువుగట్టు
- బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నాం
- ఆలయ ఈవో సిరికొండ నవీన్

నవతెలంగాణ - నార్కట్‌పల్లి

కోరుకున్న వారికి కొంగుబంగారంగా నిలుస్తున్న నల్లగొండ జిల్లాలో ప్రముఖ శైవ క్షేత్రమైన శ్రీ పార్వతీ జడలరామలింగేశ్వర స్వామి దేవస్థానము, చెరువుగట్టు నందు శ్రీ స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవములు : 14- నుండి 21 వరకు పాంచాహ్నిక దీక్షతో శైవాగమ విధానాన్ని అనుసరించి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించేందుకు దేవాదాయ శాఖ అధికారులు ప్రభుత్వం సన్నాలు చేస్తుంది.16-న, శుక్రవారము రోజున ఉదయం వార్షిక బ్రహ్మోత్సవాలు పాంచాహ్నిక దీక్షతో శైవాగమ విధానంతో ప్రారంభమవుతాయి.

14నుంచి 21 వరకు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి జాతర

చెరువుగట్టు శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవములలో భాగంగా . , 16-న, శుక్రవారము రోజున (తెల్లవారితే శనివారము ఉ? 4.00గంటలకు) శ్రీ స్వామివారి కళ్యాణోత్సవము, 8-న ఆదివారము రోజున రాత్రి (తెల్లవారితే సోమవారము ఉ? 4.00 గంటలకు) అగ్నిగుండాల కార్యక్రమము, 19- సోమవారంరోజున దోపోత్సవము - అశ్వవాహనసేవ,: 20-02-2024, మంగళవారం పుష్పోత్సవము - ఏకాంత సేవలు మరియు తేది: 21-02-2024,బుధవారం 4 గంటల నుండి చెరువుగట్టు ,యల్లారెడ్డిగూడెంలలో గ్రామోత్సవ కార్యక్రమములు అత్యంత వైభవముగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

17న తెల్లవారుజామున స్వామి వారి కళ్యాణం

శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత కీలక ఘట్టమైన స్వామి వారి కళ్యాణం శనివారం తెల్లవారుజామున బ్రహ్మ మి ముహూర్తమున అత్యంత వైభవంగా కళ్యాణ మహోత్సవాన్ని గట్టు పైన ఉన్న కళ్యాణ మండపంలో నిర్వహించడానికి అధికారులు ఇప్పటికే సన్నాహాలు చేశారు. ఈ కళ్యాణ మహోత్సవానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామివారికి ముత్యాల తలంబ్రాలు సమర్పిస్తారు. ఈ కళ్యాణ మహోత్సవం తిలకించడానికి అంతర్ రాష్ట్రాల నుంచి వేలాది మంది భక్తులు తరలి వస్తారు. స్వామివారికి తలంబ్రాలు కొబ్బరి కుడుకలు సమర్పించుకోవడానికి భక్తులు పోటీ పడతారు.

19న స్వామివారి అగ్నిగుండాలు

శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి చెరువుగట్టు బ్రహ్మోత్సవాల్లో కళ్యాణం తర్వాత అత్యంత ప్రాధాన్యతమైనది స్వామి వారి అగ్నిగుండాలు. స్వామివారిని దర్శించుకుని నిప్పులు తొక్కితే శరీరంలో ఉన్న రుగ్మతలు దూరమవుతాయని ఇక్కడికి వచ్చే భక్తుల నమ్మకం. జడల రామలింగేశ్వర స్వామికి భక్తులు జడలు పెంచుకొని ఇక్కడ అగ్నిగుండాల్లో నిప్పులు తొక్కడం ప్రత్యేక విశేషం.

ముస్తాబైన చెరువుగట్టు

స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలకు చెరువుగట్టులోనీ శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు జిల్లా యంత్రాంగం ఇప్పటికే అప్రమత్తమై అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకొని బ్రహ్మోత్సవాలకు ముస్తాబైంది. ఆలయాలకు రంగులు వేయడం వేలాదిగా తరలివచ్చే భక్తులకు మంచినీటి సౌకర్యం పారిశుద్ధ్యం, తీర్థ ప్రసాదాలు అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ట్రాఫిక్ సమస్యలు శాంతిభద్రతలు విఘాతం కలగకుండా జిల్లా పోలీస్ యంత్రాంగం ప్రత్యేకంగా సీసీ కెమెరాలు ఏర్పాటు 1050 మంది సిబ్బందితో బందోబస్తు నిర్వహించనున్నారు.

బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నాం

ఆలయ ఈవో సిరికొండ నవీన్



స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా జరిపేందుకు నకరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం , రాష్ట్ర రోడ్డు రవాణా సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి సారధ్యంలో వేలాదిగా తరలివచ్చే భక్తులకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకున్నాం.శైవాగమ విధానాన్ని అనుసరించి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరపేందుకు సంసిద్ధులైనట్లు పేర్కొన్నారు.

క్రీడాకారులు లక్ష్యంతో ముందుకు సాగాలి

నవతెలంగాణ -నకిరేకల్



హ్యాండ్‌బాల్ క్రీడకు మంచి ఆదరణ ఉందని, క్రీడాకారులందరూ లక్ష్యంతో ముందుకు సాగాలని మండల నోడల్ అధికారి ప్రధానోపాధ్యాయులు కర్ర వీరారెడ్డి అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండలంలోని మంగళ పల్లి గ్రామ హై స్కూల్ ఆవరణలో బుధవారం జరిగిన సీనియర్ పురుషులు, మహిళల హ్యాండ్ బాల్ జిల్లా జట్టు ఎంపికకు ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఉమ్మడి జిల్లా నుండి 80 మంది క్రీడాకారులు పాల్గొన్నారని హ్యాండ్ బాల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చింతకాయల పుల్లయ్య తెలిపారు. ఉమ్మడి జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు ఈనెల 17 నుండి 19 వరకు కరీంనగర్ జిల్లాలో జరిగే 52వ సీనియర్ పురుషుల, మహిళల హ్యాండ్ బాల్ ఛాంపియన్ షిప్ లో పాల్గొంటారని తెలిపారు . కార్యక్రమంలో హ్యాండ్ బాల్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.ఉస్మాన్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో సత్తా చాటిన ఎస్ఆర్ విద్యార్థులు



నవతెలంగాణ- నల్గొండ టౌన్

కళాశాల స్థాపించిన నాటి నుంచి పోటీ పరీక్ష ఏదైనా అన్నింటా మెరుగైన ఫలితాలు సాధిస్తున్న ఎస్ఆర్ నల్లగొండ విద్యా సంస్థలు జేఈఈ మెయిన్స్ సెషన్ -1 లో కూడా సత్తా చాటింది. తాజాగా సోమవారం విడుదలైన జేఈఈ సెషన్ - 1 ఫలితాల్లో ఎస్ ఆర్ నల్గొండ సెకండ్ ఇయర్ విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించి విజయ పరంపరను కొనసాగించారు. కళాశాలకు చెందిన బొల్లా అక్షత రెడ్డి 94.09 పర్సంటైల్ సాధించి కళాశాల టాపర్ గా నిలిచింది. అదే విధంగా మంచుకొండ వైశాలి 92.96, జీడిమాదల వర్ష 88.58, వీరమళ్ళ యోగేష్ 84.61, భూషిపాక సౌదామిని 80.55 పర్సంటైల్ పొంది అత్యున్నత ప్రతిభ కొనసాగించారు. వారిని ఆబవిద్యా సంస్థల చైర్మెన్ వరదా రెడ్డి, డైరెక్టర్ సంతోశ్ రెడ్డి, నల్లగొండ జోనల్ ఇన్‌చార్జి దోనాల శ్రీనివాస్ రెడ్డి ప్రశంసించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మొత్తం 42 మంది విద్యార్థులు మెయిన్స్ పరీక్ష రాయగా అందులో 25 మంది విద్యార్థులు అడ్వాన్స్ పరీక్షకు అర్హత సాధించినట్లు తెలిపారు.పోటీ పరీక్ష ఏదైనా ఎస్ఆర్ విద్యార్థులు ప్రభంజనం సృష్టిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ జోనల్ సతీష్ రెడ్డి, ప్రిన్సిపాళ్లు రాజశేఖర్ రెడ్డి, కమలాకర్ అరుణ్ కుమార్, ఏఓ సరితా రెడ్డి, అధ్యాపకులు నాగేశ్వర్ రావు, నాగబాబు, ప్రవీణ్ పాల్గొన్నారు.

హోంగార్డు నవకిషోర్ కుటుంబానికి రూ.2లక్షల ఆర్థిక సహాయం

నవతెలంగాణ - నల్లగొండ



నార్కట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో మెరుగు నవకిషోర్ హోంగార్డుగా పనిచేస్తున్నాడు. మర్రిగూడ బైపాస్ వద్ద మంగళవారం బీఆర్ఎస్ బహిరంగ సభ సందర్భంగా నవకిషోర్ ట్రాఫిక్ క్లియర్ చేస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. నవకిషోర్ కుటుంబానికి రాష్ట్ర రోడ్లు, భవనాలు, సీమటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రూ.2 లక్షల ఆర్థిక సహాయం చేశారు.. బుధవారం అన్నేపర్తిలోని మెరుగు నవ కిషోర్ పార్థివదేహాన్ని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ,సతీమణి వేముల పుష్ప, నల్లగొండ మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నల్గొండ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్ గౌడ్, నల్గొండ జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్యలు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మంత్రి పంపిన రూ. 2 లక్షల నగదును అందజేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ పాల్గొన్నారు .

గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయండి

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి



చిట్యాలటౌన్

నవతెలంగాణ -చిట్యాల టౌన్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తోన్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 16 న జరిగే కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి విజ్ఞప్తి చేశారు .చిట్యాల మండల కేంద్రంలో స్థానిక మేక లింగయ్య స్మారక భవనంలో బుధవారం జరిగిన గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. మోడీ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో కార్మిక ,రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలతో అచ్చా దిన్ ఆయేగా, విశ్వగురు, ఆత్మనిర్భార్ భారత్ ,మేక్ ఇన్ ఇండియా వంటి మోసపూరిత నినాదాలు ఇచ్చి, రాజకీయ ప్రయోజనాలు పొందిందని విమర్శించారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి, నిరుద్యోగులను మోసం చేసిందని, ప్రతి పేదవారికి 15 లక్షల రూపాయలు డిపాజిట్ చేస్తామని, మరోసారి మాయమాటలు చెప్పిందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో రైతులపై టీయర్ గ్యాస్ ,జలఫిరంగుల ప్రయోగం చేసి, దుర్మార్గ చర్యలకు పాల్పడుతుందని విమర్శించారు ఆరూరి మల్లేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం జిట్ట నగేష్ ,గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల నాయకులు సిరిపంగి యాదయ్య, మంకాల మల్లయ్య ,మేడి శంకరయ్య, గోలి నరసింహ, మిరుదొడ్డి రాజమణి ,పామనుగుల రాములు ,పబ్బు సైదులు, గోపాల్ ,లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్, మతతత్వ, కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ ఈ నెల16న తలపెట్టిన దేశవ్యాప్త కార్మిక సమ్మె - గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో సమ్మె కరపత్రాలను విడుదల చేసి ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనేక ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందన్నారు. . దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు, కర్షకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు జిట్ట నగేష్, వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు రెడపాక మల్లయ్య, సిరిపంగి యాదయ్య, హెచ్చు సైదులు, మేడి శంకరయ్య, మాంకాళి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండటౌన్ : కేంద్ర ప్రభుత్వ కార్మిక ,ప్రజా, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 16న నిర్వహించే కార్మిక సమ్మె గ్రామీణ భారత్ బంద్ సందర్భంగా పెద్ద గడియారం సెంటర్లో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని మున్సిపల్ హాజరు పాయింట్ల వద్ద, జిల్లా కేంద్ర ప్రభుత్వ హాస్పిటల్ కాంట్రాక్ట్ కార్మికులకు కరపత్రాల పంపిణీ , టైలరింగ్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మణ్ కు సమ్మె నోటీస్, పట్టణ ఎగుమతి దిగుమతి హమాలీల కార్యాలయం వద్ద సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందని వాటిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సూచనలు చేసినప్పటికీ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడంలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి జక్కుల రవికుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ పేర్ల సంజీవ ,ప్రభుత్వ హాస్పిటల్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మునగ వెంకన్న , ఉపాధ్యక్షులు పర్వతం రామయ్య , అండాలు, పట్టణ ఎగుమతి దిగుమతి అమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఆవురేష్ మారయ్య, టైలరింగ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి తాడూరి సంతోష్ కుమార్ వివిధ సంఘాల నాయకులు కాడింగు రవికుమార్, బొమ్మరబోయిన సైదులు శ్రీనివాస చారి నక్క సత్తయ్య,వెంకన్న, అశోక్,రాజు, ఈశ్వరమ్మ వీరబాబు తదితరులు పాల్గొన్నారు..



నల్లగొండటౌన్

మిర్యాలగూడ : ఈనెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు అంబటి సోమన్న పిలుపునిచ్చారు బుధవారం స్థానికంగా ఆ సంఘం సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు నేర్పిస్తూ అన్ని కార్మిక సంఘాలు దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నూక పంగా నాగయ్య జిల్లా నాయకులు పెరిక వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : మండలంలోని మేటి చందాపురం గ్రామంలో బుధవారం సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలతో ఫిబ్రవరి 16 జరిగే దేశవ్యాప్త సమ్మె కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పుల యాదయ్య మాట్లాడుతూ గతంలో వామపక్షాల కృషి ఫలితంగా ఉపాధి హామీ చట్టం అమలులోకి వస్తే నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులు తగ్గించిందన్నారు.ఈ నెల 16 జరిగే దేశవ్యాప్త సమ్మెలో ఉపాధి హామీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు అనంతల నరసింహ,ముసలయ్య, అనురాధ, యాదగిరి, నీలకంఠం, పద్మ, మల్లమ్మ, సైదమ్మ, శశిరేఖ భారతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను పరిశీలించిన నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సభ్యులు

నవతెలంగాణ-మిర్యాలగూడ

నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ బృంద సభ్యులు నాగార్జునసాగర్ ప్రాజెక్టు సందర్శనలో భాగంగా బుధవారం రెండవ రోజు ప్రాజెక్టు పరిధిలోని నాగార్జునసాగర్ ప్రధాన జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్నిపలు ప్రాంతాలను సందర్శించి పరిశీలించారు ప్రాజెక్ట్ నీటి నిల్వ సామర్థ్యం , భద్రత , నీటి వినియోగం , విద్యుత్ ఉత్పత్తి లాంటి పలు అంశాలపై పూర్తి నివేదికను తయారు చేస్తున్నారు. ఈ సందర్భంగా జెన్కో చీఫ్ ఇంజనీర్ మంగేష్ కుమార్ ఆధ్వర్యంలో జెన్కో సమావేశ మందిరంలో రివ్యూ సమావేశాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా ప్రధాన జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలో సాగర్ జలాశయంలో పూర్తిస్థాయి నీటిమట్టం ఉన్నప్పుడు ప్రధాన జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలో ఎంత మేరకు విద్యుత్ ఉత్పత్తి అవుతున్నది, ఎంత పరిమాణంలో నీటిని వినియోగిస్తున్నాము , ప్రధాన జల విద్యుత్ కేంద్రంలో రివర్స్ బుల్ టర్బైన్ పనితీరు , రివర్స్ బుల్ టర్బన్లు పనిచేస్తున్నప్పుడు జలాశయంలోకి నీటిని పంపే ప్రక్రియలో ఏమైనా ఇబ్బందులు తలెత్తుతున్నాయా లాంటి పూర్తి వివరాలను సంబంధిత జెన్కో అధికారులను అడిగి తెలుసుకున్నారు .ఈ సమావేశంలో నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ బృందం చైర్మన్ ప్రస్తుత సి డబ్ల్యూ సి డైరెక్టర్ రమేష్ కుమార్, సి డబ్ల్యూ సి డైరెక్టర్ ఆశిష్ కుమార్ , నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ డైరెక్టర్ మహేంద్రసింగ్, స్టేట్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ చీఫ్ ఇంజనీర్ కుమార్ , స్టేట్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఎస్ ఇ మురళీకృష్ణ ,నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్ మహమ్మద్ జిషన్, నేషనల్ డ్యామ్స్ సేఫ్టీ అథారిటీ సాంకేతిక నిపుణులు రాకేష్ ,స్టేట్



డ్యామ్ సేఫ్టీ ఆర్గనైజేషన్ సీఈ ప్రమీల, ఎస్ఈ శ్రీనివాసులు, ఈఈ విజయలక్ష్మి , డీఈ సతీష్ ,నాగార్జునసాగర్ ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ అజయ్ కుమార్ ,సాగర్ డ్యాం ఎస్ ఈ నాగేశ్వరరావు, ఈఈ మల్లికార్జునరావు, ఆంధ్రసీఈ మురళీధర్ రెడ్డి, కృష్ణా రివర్ బోర్డు ఎస్ ఈ వరలక్ష్మి దేవి , ఈ ఈ శ్రీహరిలు పాల్గొన్నారు .

కుడికాలువ విద్యుత్ కేంద్రం పరిశీలన

ఈ బృందం నాగార్జునసాగర్ ప్రాజెక్టు పరిధిలోని కుడి కాలువ హెడ్ రెగ్యులేటర్ ను దాని పరిధిలోని కుడి కాలువ జల విద్యుత్ కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. గురువారం నాగార్జునసాగర్ ఎడమ కాలువ జల విద్యుత్ కేంద్రం సందర్శించి పరిశీలించనున్నారు. వీరితో పాటు సాగర్ డ్యాం డీఈలు శ్రీనివాస్ రావు, , ఏఈలు కృష్ణయ్య ,సత్యనారాయణ తదితరులు ఉన్నారు. కాగా ఈ బృందం సాగర్ సందర్శనలో భాగంగా ప్రపంచములోనే రెండవ పురావస్తు ఐలాండ్ మ్యూజియం అయినా నాగార్జునకొండను సందర్శించారు.

టాలెంట్ టెస్ట్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కో కన్వీనర్ కుంచం కావ్య

నవతెలంగాణ -నల్గొండటౌన్

ఈనెల 18నపదోతరగతి విద్యార్థులకు నిర్వహించే టాలెంట్ టెస్ట్ పరీక్షను సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కో కన్వీనర్ కుంచం కావ్య అన్నారు. బుధవారం జిల్లా స్థాయి టాలెంట్ పరీక్ష కరపత్రాలను జిల్లా కేంద్రంలోని బీసీ వసతి గృహంలో విడుదల చేసి మాట్లాడారు. ఎస్ఎఫ్ఐ ఎప్పుడు ఉద్యమాలే కాకుండా పేద మధ్య తరగతి విద్యార్థుల కోసం ప్రతి సంవత్సరం కామన్ పరీక్షల కంటే ముందు ఇలాంటి ప్రతిభ పరీక్షలు నిర్వహించి విద్యార్థులలో ఉన్న భయాన్ని పోగొట్టడంలో ఎస్ఎఫ్ఐ కీలకపాత్ర పోషిస్తుందన్నారు. విద్యార్థులందరూ తమ పాఠశాలలో హెడ్మాస్టర్ దగ్గర 30 రూపాయల ఫీజులు చెల్లించి హాల్ టికెట్ పొందాలని తెలిపారు. మరింత సమాచారం కోసం ఎస్ఎఫ్ఐ కార్యాలయ నెంబర్ 9010083200,9652074486 సంప్రదించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకురాలు మానస, పూజ, మమత, అనూష,లావణ్య ,మానస, విఘ్నేశ్వరి, కల్పన, రాధిక, అంజలి, స్వాతి, తదితరులు పాల్గొన్నారు.



కొండమల్లేపల్లి : ఈనెల 18న ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ పాఠశాలలో నిర్వహించే జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ పరీక్షను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రమావత్ లక్ష్మణ్ నాయక్ అన్నారు. బుధవారం స్థానిక కృష్ణవేణి స్కూల్ పాఠశాలలో విద్యార్థులతో కలిసి టాలెంట్ టెస్ట్ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలో పాల్గొనే విద్యార్థులందరూ తమ పాఠశాలలో హెడ్మాస్టర్ ను కలిసి 30 రూపాయలు పరీక్ష ఫీజు చెల్లించి హాల్ టికెట్‌ను పొందాలన్నారు. ఎస్ఎఫ్ఐ కార్యాలయం నెంబర్ 9346313060, 8297121214 సంప్రదించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్, శివ, కళ్యాణ్ ,తరుణ్ ,అజయ్ ,కుమార్, గోపి, తదితరులు పాల్గొన్నారు.

బెట్టేల తండాలో భేటీ బచావో- భేటీ పడావో

నవతెలంగాణ -పెద్దవూర

మండలంలోని నీమానాయక్ తండా పంచాయతీ పరిధిలోని బెట్టేలా తండాలో బుధవారం భేటీ బచావో భేటీ పాడావో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా అనుముల ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గౌసియా బేగం బాల్య వివాహాల పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సరోజ,ఆయా సుజాత, లబ్ధిదారులు సంతోషి, సోనా, పార్వతి, లక్ష్మి, వరాలు, లాలీ పాల్గొన్నారు.

నల్లగొండ డీఎస్పీగా కె.శివరాం రెడ్డి

నవతెలంగాణ -నల్గొండ టౌన్



యాదాద్రి రాచకొండ ఏసీపీగా పనిచేస్తున్న కె.శివరాంరెడ్డి నల్లగొండకు డీఎస్పీగా బదిలీపై వచ్చారు. బుధవారం ఆయన డివిజన్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎం.శ్రీధర్ రెడ్డి సూర్యాపేట జిల్లా కోదాడ సబ్ డివిజన్‌కు బదిలీ అయ్యారు.

హాలియా మున్సిపల్ కమిషనర్‌గా మున్వర్ అలీ

నవతెలంగాణ -హాలియా



హాలియా మున్సిపల్ కమిషనర్‌గా మున్వర్ అలీ బుధవారం బాధ్యతలను స్వీకరించారు. ఇటీవల జరిగిన బదిలీలలో భాగంగా ఆయన మహబూబాబాద్ డోర్నకల్ నుండి హాలియా మున్సిపాలిటీ కి వచ్చారు. ఇక్కడ పని జేసిన వీరారెడ్డి పోచంపల్లికి బదిలీ అయ్యారు.

మిర్యాలగూడ డీఎస్పీగా రాజశేఖర్ రాజు

నవతెలంగాణ- మిర్యాలగూడ

మిర్యాలగూడ డీఎస్పీగా కే.రాజశేఖర్ రాజు నియమితులయ్యారు. ఇక్కడ పనిచేస్తున్న వెంకటగిరిని హైదరాబాదులోని సీసీఎస్‌డీడీకి బదిలీ చేశారు. నిజామాబాద్ జిల్లాలోని టాస్క్ ఫోర్స్ విభాగంలో ఏసీబీగా పనిచేస్తున్న కే రాజశేఖర్ రాజును మిర్యాలగూడకు బదిలీ చేశారు. కొత్తగా బదిలీపై వచ్చిన కె. రాజశేఖర్ రాజు నేడో, రేపో బాధ్యతలు స్వీకరించనున్నారు.

టూటౌన్ సీఐగా నాగార్జున బాధ్యతలు స్వీకరణ

నవతెలంగాణ- మిర్యాలగూడ



మిర్యాలగూడ టూ టౌన్ సీఐ గా పిన్నెని నాగార్జున బుధవారం బాధ్యతలు స్వీకరించారు నల్గొండలోని సైబర్ క్రైమ్ బ్రాంచ్ లో పనిచేసిన నాగార్జున బదిలీపై మిర్యాలగూడ టూ టౌన్ కు వచ్చారు. ఇక్కడ టూ టౌన్ సిఐ గా పనిచేసిన నరసింహారావు హైదరాబాద్ కు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా సీఐ నాగార్జున మాట్లాడుతూ టూ టౌన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం కృషి చేస్తానని ప్రజలు సహకరించాలని కోరారు.

డీఎల్‌పీఓగా రాఘవరావు బాధ్యతలు స్వీకరణ

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ డివిజనల్ పంచాయతీ అధికారిగా ఎం.రాఘవరావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఎన్నకల కమిషన్ నిర్దేశకాలతో జహీరాబాద్ డివిజనల్ పంచాయతీ అధికారిగా పని చేస్తున్న ఆయన బదిలీపై మిర్యాలగూడ కు వచ్చారు. ఇప్పటివరకు ఉన్న డిఎల్పిఓ డి. ప్రతాప్నాయక్ యాదాద్రి జిల్లా చోటుప్పల్ కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూస్పెషల్ ఆఫీసర్స్, గ్రామపంచాయతీ కార్యదర్శులతో సమీక్షించనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ మధు, జూనియర్ అసిస్టెంట్ గులాం అలీ, శ్రీకాంత్, దుర్గమ్మ, పంచాయతీ కార్యదర్శులు కోడిరెక్క రాజేందర్ కుమార్, రజియాబేగం తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌గా ఎల్ .వెంకటేశ్వరరావు

నవతెలంగాణ- నార్కట్‌పల్లి



మండల నూతన తహసీల్దార్‌గా ఎల్ .వెంకటేశ్వరరావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో తహసీల్దార్ గా పనిచేసిన పద్మ కనగల్ మండలానికి బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది వెంకటేశ్వరరావుకు ఘనంగా స్వాగతం పలికారు.

సీసీరోడ్డు నిర్మాణపనులు ప్రారంభం

నవతెలంగాణ-మోతె

మండలపరిధిలోని రాఘవపురం ఎక్స్‌రోడ్డు గ్రామంలో బుధవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి సీసీరోడ్డు నిర్మాణపనులను ప్రారంభించి మాట్లాడారు.గ్రామాల అభివృద్దే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి మాజీ వార్డు సభ్యులు కోల లింగయ్య, బొడ్డు వెంకన్న, కారింగుల లింగమూర్తి, మండవ శ్రీను, బట్టి పెల్లి మధుసూదన్, నందిగామ కృష్ణారెడ్డి, నూకల రాజిరెడ్డి, కారింగులు సైదులు, తాటికొండ సంతోష్‌రెడ్డి పాల్గొన్నారు.



మున్సిపల్ బడ్జెట్ సమావేశం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో బుధవారం కౌన్సిల్ సమావేశం మందిరంలో 2024-25 బడ్జెట్ సమావేశం చైర్మెన్ అధ్యక్షతన జరిగింది. 21 కోట్ల 45 లక్షలు ఆదాయ వ్యయంగా బడ్జెట్ చూపెట్టారు.ఈ సమావేశంలో అదనపు జిల్లాకలెక్టర్ స్థానిక సంస్థలు సీహెచ్ ప్రియాంక, కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్స్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



జర్నలిస్టులకు అండగా ఉంటాం

- ప్రెస్‌క్లబ్ జిల్లా అధ్యక్షులు కారింగుల అంజన్‌గౌడ్

నవతెలంగాణ-కోదాడరూరల్

జర్నలిస్టులకు కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా యూనియన్ అన్నివేళలా అండగా ఉంటుందని జిల్లా ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్నగౌడ్, కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు తెలిపారు. బుధవారం పట్టణంలోని షాదీఖానలో ఎలక్ట్రానిక్ మీడియా నియోజక వర్గ యూనియన్ సమావేశంలో వారు మాట్లాడారు. ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్‌లో సభ్యత్వం ఉన్న జర్నలిస్టు మరణిస్తే వారి కుటుంబానికి రూ. లక్ష ఆర్థిక సహాయంగా అందజేస్తామన్నారు. తల్లి దండ్రులు మరణిస్తే రూ. 15,000 వేలు, అలాగే భార్య పిల్లలు అనారోగ్యానికి గురైతే రూ10వేలు అందజేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సినీయర్ జర్నలిస్టు రాంబాబు, ప్రెస్‌క్లబ్ జిల్లా నాయకులు తంగెళ్లపల్లి లక్ష్మణ్, చెరుకుపల్లి శ్రీకాంత్, కోదాడ నియోజకవర్గ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు పిడుమర్తి గాంధీ, కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా గౌరవ అధ్యక్షులు పూర్ణచంద్రరావు, ప్రధాన కార్యదర్శి గంధం వెంకటనారాయణ, కోశాధికారి చీమచంద్రశేఖర్ ఉపాధ్యక్షులు సురేష్, సహాయ కార్యదర్శి శ్రీహరి, మహమ్మద్, వాసు,దినేష్, సునీల్,నజీర్,హరీష్, అశోక్‌రెడ్డి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా శెనగాని రాంబాబుగౌడ్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-సూర్యాపేట

ఎస్ఆర్ యువసేన ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు శెనగాని రాంబాబుగౌడ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అపూర్వ బధిరుల పాఠశాల చెవిటి, మూగ విద్యార్థుల నడుమ కేక్ కట్ చేశారు.విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎస్ఆర్ యువసేన నాయకులు పిడమర్తి కల్యాణ్, బూర వంశీ మాట్లాడుతూ మంచి మనసున్న రాంబాబు అన్న ఇలాంటి జన్మదినోత్సవాలను మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. భవిష్యత్‌లో వ్యాపారపరంగా, రాజకీయంగా ఉన్నతస్థాయికి చేరుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ యువసేన నాయకులు చోటు అనిల్, గోపి గౌతమ్, వీరమల్ల రవి, సత్యనారాయణ, సైదులు (మాస్), ప్రశాంత్, ప్రవీణ్, ధరావత్ అశోక్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



పెన్‌పహాడ్ ఎంపీడీఓగా వెంకటేశ్వర్‌రావు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

పెన్‌పహాడ్ ఎంపీడీవోగా జే.వెంకటేశ్వర్‌రావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు.నల్లగొండ జిల్లా మర్రిగుడ మండల ఎంపీడీవోగా నిర్వహిస్తున్న వెంకటేశ్వర్‌రావు మండలానికి బదిలీపై ఎంపీడీవోగా రాగా ఇక్కడ ఎంపీడీఓగా విధులు నిర్వహిస్తున్న తుంగతుర్తి వెంకటాచారి వనపర్తి జిల్లాకు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా నూతన ఎంపీడీఓకు పలువురు అధికారులు, సిబ్బంది, కార్యదర్శులు స్వాగతం పలికారు.



నేరేడుచర్ల ఎంపీడీఓగా సోమసుందర్‌రెడ్డి

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల.మండల నూతన ఎంపీడీఓగా సోమసుందర్‌రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఎంపీడీవోల బదిలీల్లో భాగంగా ఈయన నల్గొండ జిల్లా నుంచి నేరేడుచర్ల ఎంపిడిఓ గా వచ్చారు.ఇక్కడ ఎంపీడీఓగా బాధ్యతలు నిర్వహిస్తున్న పి.శంకరయ్య భువనగిరి జిల్లాకు బదిలీపై వెళ్ళారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి సహకారంతో మండల ప్రజలకు శక్తివంచన లేకుండా తన సేవలు అందచేస్తాన్నారు.



ఆత్మకూర్ఎస్ ఎంపీడీఓగా మహమ్మద్ హసీం

నవతెలంగాణ-ఆత్మకూర్ఎస్

ఆత్మకూర్ ఎస్ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా మహ్మద్ హసిం బుధవారం బాధ్యతలు స్వీకరించారు.మూడేండ్లుగా మండలంలో పనిచేసిన ఎంపీడీవో మన్సూర్ నాయక్ ఇటీవల సంగారెడ్డి జిల్లాకు బదిలీ కావడంతో ఆస్థానంలో మహమ్మద్‌హసీం బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా నూతన ఎంపీడీఓను మండలపరిషత్ సిబ్బంది, ఎంపీఓ సంజీవ, ఏపీఓ ఈశ్వర్, దయాకర్‌రెడ్డి ప్రసాద్,స్వామి, హనీఫ్ శాలువాలు, పుష్పగుచ్చాలతో సన్మానించారు.



భవననిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో విఫలం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్రప్రభుత్వం విఫలమైందని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ విమర్శించారు. మండలకేంద్రంలో బుధవారం నిర్వహించిన భవన నిర్మాణ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు.భవన నిర్మాణ కార్మికులు పోరాడి సాధించుకున్న వెల్ఫేర్‌బోర్డును కేంద్రం నిర్వీర్యం చేసే కుట్ర చేస్తుందని విమర్శించారు.కార్మికులు ఎంతో పోరాడి సాధించుకున్న చట్టాలను కాలరాస్తుందని, ఆ చట్టాలను రద్దుచేస్తూ కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా నాలుగులేబర్‌కోడ్‌లను తీసుకొచ్చి కార్మికుల పొట్టగొట్టే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. మరొక పక్క కార్పొరేట్‌శక్తులకు రూ. వేల కోట్ల రాయితీ కల్పిస్తూ కార్మికులకు మాత్రం వారు సాధించుకున్న చట్టాలను రద్దు చేస్తుందని విమర్శించారు.ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణకార్మిక సంఘం మండల అధ్యక్షులు ఎస్‌కె.భాషా, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు, సయ్యద్‌అలీ.భాష, మీరాభి, హనుమంతు, జాన్సి జాన్, నాగమ్మ, లాలు, సైదులు, తదితరులు పాల్గొన్నారు.



కానిస్టేబుల్ ప్రవీణ్‌కు ఘనంగా వీడ్కోలు

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండల కేంద్రంలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఐదేండ్లుగా కానిస్టేబుల్‌గా కోర్టు బాధ్యతలు నిర్వహిస్తున్న ప్రవీణ్ నేడు బదిలీపై తుంగతుర్తి పోలీస్ స్టేషన్ కు వెళ్లారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న తోటి పోలీస్ బృందం గౌరవంగా వీడ్కోలు పలికింది.ఈ సందర్భంగా కానిస్టేబుల్ ప్రవీణ్ మాట్లాడుతూ ఐదున్నర సంవత్సరాలుగా నాకు సహకరించిన అధికారులకు నాతోటి సిబ్బందికి, తిరుమలగిరి మండలపెద్దలకు, మీడియా మిత్రులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై కే.సత్యనారాయణ,సిబ్బంది పాల్గొన్నారు.



తహసీల్దార్ బదిలీ

నవతెలంగాణ-మోతె

ఆరునెలలకింద మండలానికి వచ్చిన తహసీల్దార్ ప్రకాశ్‌రావు బుధవారం బదిలీ అయ్యారు లోకసభ ఎన్నికల సందర్భంగా ఆయనను మోతే నుండి ప్రభుత్వం జనగామ జిల్లాకు బదిలీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు సహకరించిన సిబ్బందికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయనను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపతహసీల్దార్ సూరయ్య, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



16న గ్రామీణ భారత్‌బంద్‌ను జయప్రదం చేయండి

- ఎస్‌కేఎం జిల్లా కన్వీనర్ మల్లు నాగార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 16న జరిగే గ్రామీణ బారత్ బంద్ జయప్రదం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) జిల్లా కన్వీనర్ మల్లు నాగార్జున్‌రెడ్డి పిలుపునిచ్చారు.బుధవారం స్థానిక మల్లువెంకట్‌నర్సింహారెడ్డి భవన్‌లో జరిగిన సయుక్త కిసాన్ మోర్చా జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఈ పది సంవత్సరాల కాలంలో రైతాంగ వ్యతిరేకవిధానాలకు పాల్పడిందన్నారు.వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ సిఫారసులు బీజేపీ ప్రభుత్వం బుట్ట దాఖలు చేసిందన్నారు.ఉపాధి హామీ చట్టానికి బడ్జెట్‌లో నిధులు తగ్గిస్తూ కూలీలకు అన్యాయం చేస్తుందని విమర్శించారు.ఉపాధి హామీ చట్టానికి రూ.200 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటకు కనీసమద్దతు ధరల చట్టం చేయాలని పేర్కొన్నారు.కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల కార్పోరేట్‌ల సంపద లక్షల కోట్ల రూపాయలు పెరుగుతుందన్నారు. ప్రభుత్వరంగ సంస్థలు మొత్తం కార్పోరేట్ లకు అమ్ముకుంటూ దేశ భవిష్యత్‌ను ప్రమాదంలో పడేస్తుందన్నారు.పేదలందరికీ మంచిరోజులు వచ్చాయని చెప్పిన బీజేపీ ప్రభుత్వం, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి ప్రజలపై భారాలు మోపుతున్నారని విమర్శించారు. సంవత్సరానికి 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన బీజేపీ ప్రభుత్వం మోసం చేసిందన్నారు.బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించి దేశాన్ని కాపాడుకుందామని పిలుపునిచ్చారు. ఈనెల 15న ఉదయం 10 గంటలకు ఇంజనీర్ కళాశాల దగ్గరలోని ఎన్టీఆర్ విగ్రహం నుండి కొత్త బస్టాండ్ వరకు భారత్ బంద్ ను జయప్రదం చేయాలని భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఎస్‌కేయం జిల్లా కన్వీనర్ మందారి కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎస్‌కేఎం జిల్లా కన్వీనర్లు నెమ్మాది వెంకటేశ్వర్లు, బొడ్డు శంకర్, మట్టిపల్లి సైదులు, ప్రజాసంఘాల జిల్లా నాయకులు చెరుకు ఏకలక్ష్మీ, వీరబోయినరవి, వేల్పుల వెంకన్న,మేకనబోయిన శేఖర్,ఎం.రాంబాబు, పోలే బోయిన కిరణ్, వల్లపు దాసు సాయికుమార్, అర్వపల్లి లింగయ్య, యాతాకుల వెంకన్న, కోడి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేటలో..



మునగాలలో...

మునగాల : ఈ నెల 16న గ్రామీణ భారత్‌బంద్, సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కరపత్రం విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా అధ్యక్షులు బుర్రి శ్రీరాములు, మండల అ ధ్యక్షులు చందా చంద్రయ్య, కార్యదర్శి దేశిరెడ్డి స్టాలిన్‌రెడ్డి, సీఐటీయూ మండలకన్వీనర్ బచ్చలకూర స్వరాజ్యం, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు షేక్ సైదా, మండవ వెంకటాద్రి, జ్యోతి తది తరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : ఈనెల 16న జరిగే గ్రామీణ భారత్ బంద్ జయప్రదం చేయాలని గొర్రెల మేకల పెంపకదారులసంఘం జిల్లా కార్యదర్శి వీరబోయిన రవి కోరారు.మండలపరిధిలోని అనాజీపురం గ్రామంలో వ్యవసాయ కూలీలకు సమ్మె కరపత్రాలు పంపిణీ చేసి మాట్లాడారు.ఉపాధిహామీ చట్టానికి బడ్జెట్‌లో నిధులు తగ్గిస్తూ కూలీలకు అన్యాయం చేస్తుందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా నాయకులు లక్కపాక ముత్తయ్య, డాక్టర్‌వెంకన్న, నందిపాటిజానయ్య, బొజ్జయ్య, లక్కపాకవెంకన్న, భోగరాజు సోమయ్య సీతారాములు, సైదులు, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

వేర్వేరు ఘటనల్లో ఇద్దరు మృతి

నవతెలంగాణ-మునగాల

మండల పరిధిలోని రేపాల బరాఖత్ గూడెం గ్రామాల్లో బుధవారం జరిగిన వేర్వేరు రెండు ప్రమాదాల్లో ఇద్దరు మృతి చెందారు. ఎస్ఐ బైరెడ్డి అంజిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. రేపాల గ్రామా నికి చెందిన రావుపెద్ద రామిరెడ్డి (48) ఎదురింటి రాపోలు మణమ్మ ఇంట్లో కరెంటు రిపేర్ చేస్తుండగా మంగళవారం సాయంత్రం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ గురై మృతి చెందారని చెప్పారు.ఇంకా బరా ఖత్ గూడెం గ్రామానికి చెందిన మండ వ నరసయ్య గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ జీవితం మీద విరక్తి చెంది ఈ నెల 2న గడ్డి మందు తాగాడు. హుటాహుటిన కుటుంబ సభ్యులు హైదరాబాద్ గాంధీ హాస్పిటల్ కు తరలించగా చికిత్స పొందుతూ ఈ తెల్లవారు ఝామున మృ తి చెందినట్లు తెలిపారు.ఇరువురి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.





అనుమతుల్లేకుండా మట్టి తోలితే చట్టపరమైన చర్యలు తప్పవు

నవతెలంగాణ-మోతె

అనుమతులు లేకుండా మట్టితోలితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ ప్రకాశ్‌రావు హెచ్చరించారు.బుధవారం మండలపరిధిలోని మామిండ్లగూడెం గ్రామంలో మట్టిని అక్రమంగా సరఫరా చేస్తున్న ట్రాక్టర్లను,జేసీబీని స్వాధీనం చేసుకుని వాటి యజమానులపై జరిమానా విధించారు.

మున్సిపాలిటీలో బీఆర్‌ఎస్‌కు చావుదెబ్బ

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ మున్సిపాలిటీలో బీఆర్‌ఎస్‌కు చావు దెబ్బతగిలింది.బీఆర్‌ఎస్ ప్రభుత్వం హయాంలో జరిగిన మున్సిపాలిటీ ఎన్నికలలో బీఆర్‌ఎస్ ఘన విజయం సాధించి మొత్తం 28 మంది కౌన్సిలర్లలో ఆ పార్టీ 20 కైవసం చేసుకుంది. కాంగ్రెస్ 7, సీపీఐ(ఎం) ఒకటి కౌన్సిలర్లు ఎన్నికయ్యారు.మున్సిపల్ చైర్మెన్‌గా మెజారిటీ కౌన్సిలర్లుగా ఉన్న బీఆర్‌ఎస్ కౌన్సిలర్లు బలపరిచిన గెల్లి అర్చన రవి చైర్‌పర్సన్‌గా ప్రమాణ స్వీకారం చేశారు.అదేవిధంగా వైస్‌చైర్మెన్‌గా జక్కుల నాగేశ్వరరావు ప్రమాణ స్వీకారం చేశారు.సుమారు నాలుగేండ్లుగా అసంతృప్తితో పాలకవర్గం పరిపాలన సాగింది.ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో శానంపూడి సైదిరెడ్డి ఓడిపోవడం రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ఓడిపోయి కాంగ్రెస్ అధికారంలోకి రావడం హుజూర్‌నగర్ ఎమ్మెల్యేగా నలమాల ఉత్తంకుమార్‌రెడ్డి గెలుపొందడం ఆటు తదుపరి భారీ నీటిపారుదల శాఖ, సివిల్ సప్లై శాఖ మంత్రిగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు.అప్పటినుండి హుజూర్‌నగర్ రాజకీయాలలో పెనుమార్పు రావడం మొదలైంది.అసెంబ్లీ ఎన్నికలకు ముందే మున్సిపల్ చైర్‌పర్సన్ భర్త గెల్లి రవికి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి కొన్ని ఆర్థికపరమైన వివాదాల కారణాలతో మనస్పర్థలు రావడం మున్సిపాలిటీలో చైర్‌పర్సన్‌గా తమ పనులను స్వేచ్ఛగా చేసుకునే అవకాశం లేకపోవడం వలన విసిగివేసారి అసెంబ్లీ ఎన్నికల ముందు ఎంపీగా ఉన్న ఉత్తంకుమార్‌రెడ్డి సమక్షంలో కొంతమంది కౌన్సిలర్లతో గెల్లి రవి తన నివాసంలో ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మరికొంతమంది కాంగ్రెస్ నాయకుల సమక్షంలో కాంగ్రెస్‌లో చేశారు.తదనంతరం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గెలవడం, మంత్రి పదవి చేపట్టడం అటు తదుపరి బీఆర్‌ఎస్ కౌన్సిలర్లు ఒక్కొక్కరుగా కాంగ్రెస్ లో చేరడం మొదలైంది.కనీసం ఆరు నెలలైనా గడపముందుకే బీఆర్‌ఎస్ కౌన్సిలర్లు గులాబీ కండువాలు తీసి పక్కనపెట్టి కాంగ్రెస్ కండువాలు కప్పుకోవడం పట్ల పట్టణప్రజలు చర్చ సాగుతుంది.సినిమాలలో చూపెట్టిన విధంగానే జరుగుతుందని చర్చించుకుంటున్నారు.ఇటీవల కాలంలో వైస్‌చైర్మెన్ జక్కులనాగేశ్వరరావుపై కూడా అవిశ్వాస తీర్మానం పెట్టి ఆ పదవి నుండి తొలగించారు .చివరికి మొత్తం 20 మంది బీఆర్‌ఎస్ కౌన్సిలర్లుగా ఉండి పాలకవర్గం చేపట్టిన మున్సిపాలిటీలో ప్రస్తుతం వారి సంఖ్య ఆరుకు పడిపోయింది.రేపు మరో ఇద్దరు కాంగ్రెస్‌లో చేరనున్నారు.వీరితోపాటు ఎన్నికల ముందు తనస్థాయికి మించి ఉత్తమ్‌ను విమర్శించిన మరికొంతమంది బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు కూడా తమ అవసరాల కోసం కాంగ్రెస్‌లో చేరుతున్నారు.ఈ చేరికలు పట్టణంలో చర్చనీయాంశంగా మారుతున్నాయి.మరికొంతమంది బీఆర్‌ఎస్ నాయకులు కూడా కాంగ్రెస్‌లో చేరేందుకు కాంగ్రెస్‌లోని పెద్దలతో సంప్రదింపులు జరుగుతున్నట్టు సమాచారం. వీరంతా ప్రజాసేవకే గాక తమ అవసరాల కోసం కొంతమంది చేరుతుండగా రాబోయేకాలంలో జరిగే మున్సిపాలిటీలో కౌన్సిలర్‌గా పోటీ చేసే అవకాశాన్ని వినియోగించుకోవాలి.మరికొంతమంది నామినేటెడ్ పదవులను ఆశించి పార్టీలో చేరుతున్నట్టు సమాచారం. ఈ చేరికలు చివరికి ఎటు దారి తీస్తాయోనని ప్రజలు చర్చించుకుంటున్నారు.



మున్సిపాలిటీ అభివృద్ధి కృషి చేస్తా

- మున్సిపల్ కమిషనర్ అంబటి రమాదేవి

నవతెలంగాణ-కోదాడరూరల్

మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని మున్సిపల్ కమిషనర్ అంబటి రమాదేవి అన్నారు. బుధవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం పని చేసిన కమిషనర్ వెంకటేశ్వర నాయక్ బదిలీపై చౌటుప్పల్ వెళ్లడంతో ఏర్పడిన ఖాళీలో ఆమె నియామకమయ్యారు. గతంలో ఆమె మధిర మున్సిపల్ కమిషనర్ పనిచేశారు. ఈ సందర్భంగా కోదాడ మున్సిపల్ సిబ్బంది ఆమెకు ఘన స్వాగతం పలికారు. అనంతరం కమిషనర్ రమాదేవి మాట్లాడుతూ అందరి సహకారంతో కోదాడ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ రమాదేవి, ఆర్వో విజయేందర్‌రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ యాదగిరి, మేనేజర్ రాబిన్, అకౌంటెంట్ హమీద్, పారా వీరయ్య, చలిగంటి రాజయ్యలు ఘన స్వాగతం పలికారు.



విద్యార్థులు ఒత్తిడిని అధిగమిస్తేనే విజయం సాధ్యం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

విద్యార్థులు ఒత్తిడిని అధిగమిస్తేనే మంచి ఫలితాలు జీవితంలో విజయం సాధించవచ్చని ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ సీహెచ్.అనిల్‌కుమార్ అన్నారు. బుధవారం స్థానిక ఎండీఆర్ పాఠశాలలో 'మంచి మార్కులు ఎలా సాధించవచ్చు' అనే అంశంపై మాట్లాడి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం కలిగి ఉండాలన్నారు.జీవితంలో వచ్చే ఒడిదుడుకుల అన్న ఎదుర్కోవాలన్నారు క్షణికావేశంలో నిర్ణయాలు తీసుకోవద్దన్నారు.40 సంవత్సరాల అనుభవం చరిత్రకలిగిన ఎండిఆర్ పాఠశాల ఎన్నో విజయాలకు చిరునామా అన్నారు.ఈ పాఠశాలలో విద్యాభ్యాసం చేసిన వారు ఎన్నో ఉన్నత పదవులలో నేడు ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ మేరెడ్డి దామోదర్‌రెడ్డి,ప్రిన్సిపాల్ నలబోలు భూపాల్‌రెడ్డి,ఏఓ నర్సిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సార్వత్రిక సమ్మెకు కేవీపీఎస్ మద్దతు

హుజూర్‌నగర్‌టౌన్: కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, కర్షక ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 16న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెకు కేవీపీఎస్ మద్దతు తెలుపుతుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మర్రి నాగేశ్వరరావు తెలిపారు.స్థానికంగా కేవీపీఎస్ డైరీ,క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు, మీసాల వీరబాబు,గొబ్బి అబ్రహం, పాశం నర్సింహరావు, పాలపాటి నర్సింహారావు, తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి ఎంపీడీవోగా శేషకుమార్

నవతెలంగాణ-తుంగతుర్తి

తుంగతుర్తి ఎంపీడీఓగా కె. శేషకుమార్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో నల్లగొండ జిల్లా నాంపల్లి మండలం ఎంపీడీఓగా పని చేస్తూ బదిలీపై తుంగతుర్తి కి వచ్చారు.ఈ మేరకు తుంగతుర్తి ఇన్‌చార్జి ఎంపీడీవోగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఎంపీఓ భీమ్‌సింగ్‌నాయక్ సాలువలతో సత్కరించి బాధ్యతలు అప్పజెప్పారు. ఈ క్రమంలో వారి వెంట ఏపీఓ కృష్ణ,ఈసీ భిక్షం,టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



చివ్వెంల ఎంపీడీఓగా సంతోష్‌కుమార్

నవతెలంగాణ-చివ్వెంల

చివ్వెంల నూతన ఎంపీడీఓగా సంతోష్‌కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న లక్ష్మీ బదిలీ కాగా వరంగల్ జిల్లాలో పనిచేస్తున్న సంతోష్‌కుమార్ చివ్వెంలకు బదిలీపై వచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అన్ని విధాలా కృషి చేస్తానని తెలిపారు. అన్ని వర్గాల నాయకులు, ప్రజాసంఘాలనాయకులు, ప్రజలు సహకరించాలని కోరారు.





మార్చి16న అదనపుజూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రారంభం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ సమావేశం బుధవారం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సామల రామిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 16న అదనపు జూనియర్ సివిల్‌జడ్జి కోర్టును ప్రారంభించడానికి హైకోర్టు జడ్జీలు వస్తున్నట్లు తెలిపారు.అదేవిధంగా మార్చి 8న హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదుల స్పోర్ట్స్ మీట్ జరుగుతుందని తెలిపారు. ఆటల పోటీలలో గెలుపొందిన న్యాయవాదులకు హైకోర్టు జడ్జిల చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేస్తున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నారపరాజు శ్రీనివాసరావు. అంబటి శ్రీనివాసరెడ్డి, కుక్కడపు బాలకృష్ణ, సీహెచ్.యాదగిరి, ఎం.నాగేశ్వరరావు, సుందర రాఘవరావు, కమతం నాగార్జున, ప్రవీణ్, కొట్టు సురేష్, ప్రదీప్తి అజయ్, పాలేటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు



నూతనకల్ ఎంపీడీఓగా సునీత

నవతెలంగాణ-నూతనకల్

నూతనకల్ ఎంపీడీఓగా పి.సునీత బుధవారం బాధ్యతలు స్వీకరించారు.ఇక్కడ పనిచేస్తున్న ఇందిరా మోటకొండూరుకు బదిలీ కాగా కట్టంగూర్‌లో పని చేస్తున్న సునీత బదిలీపై ఇక్కడికి వచ్చారు.ఈ సందర్భంగా నూతన ఎంపీడీఓకు ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి,జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి, సూపరింటెండెంట్ రామకృష్ణ,ఎంపీఓ శశికళ, ఏపీఓ శ్రీరాములు, సీనియర్ అసిస్టెంట్ సంధ్యారాణి, గ్రామపంచాయతీ కార్యదర్శులు,కార్యాలయ సిబ్బంది ఘనస్వాగతం పలికి పుష్పగుచ్చం అందజేసి శాలువాలతో సన్మానించారు. అనంతరం ఎంపీడీవో సునీత మాట్లాడుతూ మండల అభివృద్ధికి,మండలంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అన్ని విధాలా కృషి చేస్తానన్నారు.అన్ని వర్గాల నాయకులు,ప్రజా సంఘాల నాయకులు,ప్రజలు తనకు సహకరించాలని కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
గురువారం | ఫిబ్రవరి 15, 2024 | www.navatelangana.com

పోగొట్టుకున్న ఫోన్ భాదితునికి అప్పగింత



నవతెలంగాణ-భువనగిరి రూరల్

మండల పరిధిలోని బొల్లెపల్లి గ్రామానికి చెందిన సందెల అశోక్ 20 రోజుల క్రితం అతని బైక్ మీద వెళ్తా ఉండగా జేబులోఉన్న మొబైల్ ఎక్కడో జారీ పడిపోయింది. దీంతో అతను భువనగిరి రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇచ్చాడు. పోలీసులు ఫోన్ వివరాలు 'సెయిర్' పోర్టల్‌లో నమోదు చేసి ఐఎంఈఐ నంబర్స్ ఆధారంగా పోయిన మొబైల్ ఆచూకీ కనిపెట్టి భాదితుడికి బుధవారం పోలీసులు అప్పగించారు. ఎవరైనా మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నట్లైతే ఐఎంఈఐ వివరాలు, బాధితుడి ఆధార్ కార్డ్ జిరాక్స్ ఇస్తే మొబైల్ ఫోన్ ఆచూకీ తెలుసుకొని భాధితులకు అందజేస్తామని ఎస్ఐ వి.సంతోష్ కుమార్ తెలిపారు. భాదితులు పోలీస్ స్టేషన్‌కి రాలేకపోయే పరిస్థితిలో ఉంటే సెయిర్ పోర్టల్‌లో లేదా మీసేవలో కూడా అప్లై చేసుకోవచ్చునని తెలిపారు.

10వ తరగతి విద్యార్థులకు 18న టాలెంట్ టెస్ట్

నవతెలంగాణ-భువనగిరి

విద్యార్థులలో ఉన్న సృజనాత్మక శక్తిని వెలికితీసేందుకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు ఈనెల 18న జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో నిర్వహిస్తున్నామని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు తెలిపారు. మొత్తం వంద మార్కుల ప్రశ్నపత్రంలో గణితము 30, జీవశాస్త్రం 15, భౌతిక శాస్త్రం 20, సామాన్య శాస్త్రం 15, ఆంగ్లము 10, తెలుగు 10, మార్కులు సంబంధిత ప్రశ్నలు ఉంటాయని తెలిపారు. ఉదయం 11 గంటల నుండి 12:30 వరకు ఈ టాలెంట్ టెస్ట్‌ను నిర్వహిస్తారు. తెలుగు, ఇంగ్లీష్ భాషలలో ఈ ప్రశ్నాపత్రం ఉంటుంది. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు జిల్లాస్థాయిలో ర్యాంకులు తీసి వారం రోజుల్లోపు వారికి బహుమతులను అందజేస్తామన్నారు. ఈ టాలెంట్ టెస్ట్ లో పాల్గొనేవారు ఫిబ్రవరి 15వ తేదీ లోపు సంబంధిత ప్రధాన ఉపాధ్యాయుల వద్ద కానీ, ఎస్ఎఫ్ఐ జిల్లా లేక మండల కార్యాలయాలలో పరీక్ష ఫీజు రూ.30 చెల్లించి పేరు నమోదు చేసుకోవాలన్నారు. లేదా సెల్ నెంబర్ 9912422334,7416296696 లలో సంప్రదించాలని కోరారు.

భూగర్భజలాల వినియోగానికి అనుమతి తప్పనిసరి

నవతెలంగాణ-భువనగిరి

భూగర్భ జలాల వినియోగం కోసం అనుమతిని ప్రభుత్వం తప్పనిసరి చేసింది. అందులో భాగంగా భూగర్భ జల జిల్లా అధికారులు చర్యలు చేపడుతున్నారు. పెద్ద పరిశ్రమలపై ఉక్కు పాదం మోపాల్సిన అధికారులు చిరు వ్యాపారం చేసుకుంటున్న వార్డులలో గ్రామాలలో నీటి వ్యాపారం చేసుకుంటున్న వారిపై కొరడా ఝులిపిస్తున్నారు. పరిశ్రమలు, మైనింగ్ ప్రాజెక్టులు, ప్యాకేజ్ డ్రింకింగ్ ప్లాంటులు, వాటర్ ట్యాంకర్లు, వాణిజ్య సంస్థలు మొదలగు భూగర్భ జలాల వినియోగంపై రుసుము చెల్లించవలసి ఉంటుంది. ఒక వెయ్యి లీటర్లకు ఒక్క రూపాయి రుసుము. వ్యవసాయము, గృహావసరములు రుసుము నుంచి మినహాయింపు ఇచ్చారు. అనుమతి లేకుండా భూగర్భ జలాలు తోడుకునే సంస్థలపై చర్యలతో పాటుగా లక్ష రూపాయల వరకు జరిమానా విధించనున్నారు. ఆయా సంస్థలు ఎన్ఓసి తప్పనిసరిగా తీసుకోవాలి. ఒకసారి అనుమతి తీసుకుంటే పరిశ్రమలు, ప్యాకేజి డ్రింకింగ్ 3 ఏండ్లు, మైనింగ్ ప్రాజెక్ట్ 2 ఏండ్లు, ఇంఫ్రాస్ట్రక్చర్ 5 ఏండ్లకు రెన్యువల్ చేసుకోవాలి. కేంద్ర భూగర్భజల ఆధారిటి (సిసిడబ్ల్యూఏ) నిభందనల ప్రకారంగా భూగర్భ జలాల వినియోగంపై రుసుము చెల్లించవలసి ఉంటుంది.

సుమారు 70 యూనిట్లకు నోటీసులు



జిల్లాలో భూగర్భ జల వినియోగశాఖ ఆధ్వర్యంలో పరిశ్రమలకు 50, వాటర్ డ్రింకింగ్ మైనింగ్ శాఖలకు 20 నోటీసులు అందజేశారు. అత్యధిక భూగర్భ జలాలను వినియోగం చేసుకునే పరిశ్రమలకు పూర్తిస్థాయిలో నీటి వినియోగం మీటర్లు బిగించే అవకాశం ఉంది. ఇందులో అధికారులు నామమాత్రంగా వ్యవహరిస్తూ చిరు వాటర్ ప్లాంట్లపై తమప్రతాపాన్ని చూపిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం 20 లీటర్ల క్యాను నీళ్ల ఐదు నుండి పది రూపాయల వరకు అందిస్తుండగా ఈ నోటీసులతో రూ15 నుండి 20 వరకు వసూలు చేసే అవకాశం ఉంది. పెద్ద ఎత్తున వ్యాపారం పరిశ్రమలకు వాల్టా చట్టం అమలు చేయాలని చిరు వ్యాపారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటాం: భూగర్భ జల జిల్లా అధికారి జ్యోతి కుమార్

ప్రభుత్వానిబంధనల మేరకు వాల్టా చట్టాన్ని అమలు చేస్తున్నామని భూగర్భ జల జిల్లా అధికారి జ్యోతి కుమార్ తెలిపారు. జిల్లాలో పర్యటిస్తూ పలు ప్రాంతాల్లోని పరిశ్రమలకు, మైనింగ్ పరిశ్రమలకు, ప్యాకింగ్ వాటర్ ప్లాంట్లకు నోటీసులు అందజేస్తున్నాము. పలు పరిశ్రమల వారు అనుమతి తీసుకుంటున్నారు. జిల్లాలో నీటి వినియోగం ఎంత అవుతుంది? ఎంతవరకు భూగర్భ జలాలు ఉన్నాయి అనే అంశాన్ని ప్రతినెల పరిశీలిస్తున్నామన్నారు. నివేదికను ఉన్నతాధికారులకు పంపిస్తామన్నారు. భూగర్భ జలాలను వినియోగించే పరిశ్రమలు, వాటర్ ఫిల్టర్లు, మైనింగ్ పరిశ్రమలు అనుమతి తీసుకోవాలన్నారు. లేకుంటే ప్రభుత్వం నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. వ్యవసాయ గృహ అవసరాలకు మినహాయించి ఇతర అవసరాల కోసం బోరు వేయించుకుంటే తప్పక అనుమతి తీసుకోవాలి లేకుంటే భూ యజమాని తో పాటు బోర్లు వేసే వారిపై చర్యలు తీసుకుంటాము.

ఎయిమ్స్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్



నవతెలంగాణ-భువనగిరి రూరల్

బీబీనగర్ ఎయిమ్స్‌ను బుధవారం జిల్లా కలెక్టర్ హనుమంతు కే జెండగే సందర్శించారు. ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ వికాస్ వికాస్ భాటియా, డిప్యూటీ డైరెక్టర్ బిపిన్ పీ.వర్గీసి, వైద్య బృందంతో కలిసి ఎయిమ్స్ ఆవరణలో జరుగుతున్న పనులను, అవుట్ పేషెంట్ బ్లాక్ ను పరిశీలించారు.

ఉద్యోగ నియమాకాలకు తరలిన యువత

- బస్సును ప్రారంభించిన జిల్లా అదనపు కలెక్టర్



నవతెలంగాణ-భువనగిరిరూరల్

హైదరాబాద్ లాల్ బహదూర్ స్టేడియంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా జిల్లాకు చెందిన 438 మంది అభ్యర్థులు ఉద్యోగ నియామక పత్రాలు అందుకోవడానికి వెళుతున్న బస్సులను భువనగిరి జూనియర్ కాలేజీలో డిప్యూటీ పోలీస్ కమిషనర్ రాజేశ్ చంద్ర, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి వీరారెడ్డి జెండా ఊపి పంపించారు. యాదాద్రి భువనగిరి జిల్లా నుండి 438 మంది ఉద్యోగాలు సాధించడం జిల్లాకే గర్వకారణమని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, అధికారులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

యాదాద్రి ఏసీపీగా రమేష్ కూమార్



నవతెలంగాణ-యాదగిరి గుట్ట

యాదాద్రి ఏసిపిగా పి రమేష్ కూమార్‌ను నియమించారు. ఇంతకు ముందు ఆయన సైబర్ సేక్యురిటి భ్యూరోలో డిఎస్‌పిగా పని చేశారు. బుదవారం ఆయన పదవి బాద్యతలు స్వీకరించారు. నూతనంగా పదవి బాద్యతలు చేపట్టిన ఆయనను గుట్ట టౌన్ సిఐ రమేష్, రూరల్ సిఐ వేణుగోపాల్, సర్కిల్ ఏస్ఐలు సన్మానించారు.



కాంగ్రెస్ నాయకుల సన్మానం

నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఏసీపీ రమేష్ కుమార్‌ను కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బండి అశోక్ శాలువ, బొకే లతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మైలారీ గూడెం గ్రామ శాఖ అధ్యక్షులు కాదూరి భానుచందర్ తదితరులు పాల్గొన్నారు.

అదనంగా ఆధార్ సెంటర్లు ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ప్రజా పాలనలో వస్తున్న దరఖాస్తులకు అనుగుణంగా ఆధార్ సెంటర్లు ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్ అన్నారు. ఆలేర్ పట్టణంలో బుధవారం ఇంటింటికీ సీపీఐ(ఎం) కార్యక్రమం లో భాగంగా ఆదర్శ నగర్ లోని పలు కాలనీలలో పార్టీ సభ్యులతో కలిసి ప్రజా సమస్యల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు తమ రోజువారి పనులను విడిచిపెట్టి గత కొన్ని వారాలుగా ఆధార్ సెంటర్ ల దగ్గర పడిగాపులు కాస్తున్నారని ,ఆధార్ సెంటర్ ల సంఖ్య తక్కువగా ఉండడం వలన ఉదయం 7 గంటల నుండి, మహిళలు చంటి బిడ్డలతో ఆధార్ సెంటర్ల వద్ద క్యూలు కడుతున్నారని పేర్కొన్నారు. దరఖాస్తు ఇచ్చిన తర్వాత 15 రోజుల గడువు ఇస్తున్నారని అన్నారు. ఆధార్ లో మార్పులు చేర్పుల కోసం నానా వస్తువులు పడవలసిన పరిస్థితి వస్తుందని అన్నారు. జిల్లా యంత్రాంగం, కలెక్టర్ స్పందించి వెంటనే ఆధార్ సెంటర్ ల సంఖ్యలు పెంచాలని కోరారు. ఆధార్ కొరకు వెళ్ళినప్పుడు సిబ్బంది ప్రజలతో దురుసుగా ప్రవర్తిస్తున్నారని అన్నారు. అటువంటి వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు ఘనగాని మల్లేష్, తాళ్లపల్లి గణేష్, చేన్న రాజేష్ ,వడ్డేమాన్ విప్లవ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎంపీడీవోగా శ్రీనివాస్ రెడ్డి బాధ్యతలు



నవతెలంగాణ-బీబీనగర్

మండలం నూతన ఎంపీడీవోగా వై.శ్రీనివాస్ రెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఎంపీడీవోల బదిలీల నేపథ్యంలో గతంలో ఇక్కడ పనిచేసిన ఉప్పల శ్రీవాణి రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలానికి బదిలీపై వెళ్లారు. కాగా శ్రీనివాస్ రెడ్డి నల్గొండ జిల్లా నుండి ఇక్కడకు బదిలి పై వచ్చానట్లు ఎంపీడీవో కార్యాలయ సూపరిడెంట్ శివకుమార్ ఒక ప్రకటన తెలిపారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండలంలోని మొగిలిపాకకు చెందిన పబ్బు అయిలయ్య ప్రమాదవశాత్తు సోమవారం రాత్రి మృతిచెందడంతో మృతుని కుమారుడు సాయికుమార్ డైమండ్ యూత్ సభ్యుడు అయినందున యూత్ సభ్యులు మృతుని కుటుంబానికి రూ.35 వేల ఆర్థిక సాయం బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మహేష్, నిఖిల్, బాలకృష్ణ, మత్స్యగిరి, ఉపేందర్, రవీందర్, నరేష్, మహేష్,యూత్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు,

రాజపేట ఎంపీడీవోగా కూతల నాగవేణి

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బుధవారం కూతల నాగవేణి బాధ్యతలు స్వీకరించారు. వికారాబాద్ జిల్లా నుండి బదిలీపై వచ్చిన ఆమె రాజపేట ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు బాధ్యతను నిర్వహిస్తానని , ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు.

బొమ్మలరామారం ఎంపీడీవోగా రాజా త్రివిక్రమ్

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండల ఎంపీడీవోగా బుధవారం వి.రాజా త్రివిక్రమ్ నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. జనగామ జిల్లా నుండి లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో బొమ్మలరామారం మండలానికి బదిలీపై వచ్చారు. ఇప్పటివరకు ఇక్కడ విధులు నిర్వహించిన ఎంపీడీవో సరిత రంగారెడ్డి జిల్లా కందుకూర్ మండలానికి బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది నూతన ఎంపీడీవో కు పుష్పగుచ్చాలు ఇచ్చి అభినందనలు తెలిపారు.

ప్రధానమంత్రి విశ్వకర్మ పథకంపై రేపు సెమినార్

నవతెలంగాణ-భువనగిరిరూరల్

ఈనెల 16న మధ్యాహ్నం 1 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు భువనగిరి పట్టణంలోని భద్రాద్రి ఫంక్షన్ హాల్‌లో ప్రధానమంత్రి విశ్వకర్మ పథకంపై సెమినార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వ సూక్ష్మ చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ వారి డెవలప్మెంట్ అండ్ ఫెసిలిటేషన్ హైదరాబాద్ కార్యాలయం అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్ సుమతి ఒక ప్రకటనలో తెలిపారు.

ఘనంగా సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని చీకటిమామిడి తిరుమలనాథ స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించే బంజారుల ఆరాధ్య ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజు జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని. ఈ కార్యక్రమాన్ని మండలంలోని అన్ని గ్రామాల నుండి బంజారా సోదరులు, మండల నాయకులు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ అధ్యక్షులు మాలోత్ శ్రీ రాములు నాయక్, కమిటీ సభ్యులు అన్నారు.

ప్రవీణ్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-ఆలేరు టౌన్

మోటకొండూరు మండల కేంద్రంలో ఎన్ఎస్‌యు ఐ జిల్ల అధ్యక్షులు, మంగ ప్రవీణ్ జన్మదిన వేడుకలు జిల్ల కార్యదర్శి రేగు రమేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు కాంబోజు నాగరాజు ,గ్రామ శాఖ అధ్యక్షుడు అనంతల నవీన్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్డబోయిన పాండు, బుగ్గ సిద్ధులు, వంగ శివ , భూమండ్ల బంగారి, ఈప్ప మహేష్, పల్లపు ఆనంద్, సంపంగి వెంకటేష్ ,మార్గం ఉదయ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట స్థాయి కబడ్డీ పోటీలకు విజ్ఞాన్ స్కూల్ విద్యార్థుల ఎంపిక

నవతెలంగాణ యాదగిరి గుట్ట

పట్టణంలోని విజ్ఞాన్ పాఠశాల విద్యార్థులు రాష్టస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. ఆదివారం ఆలేరు పట్టణంలో ప్రభుత్వ పాఠశాల ఆవరణలో రాష్ట స్థాయి సబ్ జూనియర్ బాల, బాలికల కబడ్డీ సెలెక్షన్స్ జరిగాయి. ఈ పోటీలలో బాగంగా యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన విజ్ఞాన్ స్కూల్ విద్యార్థులు ఈ కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థులు ఈ నెల 16,17,18,19 తేదీలలో సూర్యాపేట జిల్లా చింతలపాలెం లో జరిగే రాష్ట స్థాయి పోటీలలో యాదాద్రి భువనగిరి జిల్లా తరుపున పాల్గొంటారు, పోటీలకు ఎంపికైన విధ్యార్థులను పాఠశాల కరెస్పాడెంట్ ఐలేని రాంరెడ్డి, రమాదేవి, ఉపాధ్యాయులు అబినందించారు.

మున్సిపల్ కమిషనర్‌ల బదిలీలు



నవతెలంగాణ-భువనగిరి

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో బదిలీల పర్వం కొనసాగుతోంది. మున్సిపల్ కమిషనర్ల భువనగిరి మున్సిపల్ కమిషనర్ నూతన కమిషనర్‌గా పి.రామాంజులరెడ్డి, ఆలేరు మున్సిపల్ కమిషన్‌గా లక్ష్మిని నియమిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. కాగా ఇక్కడ పని చేస్తున్న భట్టు నాగిరెడ్డి మేడ్చల్ మున్సిపాలిటీకి, మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న బి.నరేష్‌రెడ్డిని పదొన్నతి కల్పిస్తూ డోర్నకల్ మున్సిపాలిటీ బదిలీ చేశారు. ఈ నెల 13వ తేదిన చౌటుప్పల్ మున్సిపల్ కమిషన్‌గా ఎన్‌వెంకటేశ్వర్లు నాయక్, పోచంపల్లి మున్సిపల్ కమిషనర్‌గా వీరారెడ్డి బదిలీపై వచ్చారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా పురపాలక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. కాగా జిల్లాలో ఉన్న ఆరు మున్సిపాలిటీలో నాలుగు నూతన మున్సిపల్ కమిషన్లు రాగా మోత్కుర్‌లో మున్సిపాలిటీలో మేనేజర్‌ను ఇంచార్జ్ కమిషనర్‌గా బాద్యాతలు నూతన మున్సిపాలిటీ ఏర్పాడినప్పటి నుంచి అక్కడే ఉన్నారు. యాదగిరిగుట్ట మున్సిపల్ అజయ్‌కుమార్‌రెడ్డి ఎన్నికల ముందు వచ్చారు. మోత్కుర్‌కు నూతన కమిషనర్ నియమకం, యాదగిరిగుట్ట మున్సిపల్ బదిలీ అయ్యే అవకాశం ఉంది. డిప్యూటీ కలెక్టర్లు, ఆర్డీవో, జెడ్పీ సీఈవో, సీపీవో, డీప్యూటీ సీఈవోలు, అబ్కారీ శాఖలో, జిల్లా వ్యాప్తంగా ఉన్న 14 మంది తహసిల్దార్లు బదిలీ చేసిన సంగతి తెలిసిందే. జిల్లా పరిష్యత్ జెడ్పీసీఈవోగా ఎన్. శోభరాణి, జెడ్పీ డిప్యూటీ సీఈవో డి.విషణ్ణువర్ధన్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ హనుమంతు కే. జెండగే, అదనపు కలెక్టర్ వీరారెడ్డికి మర్యాదపూర్వకంగా కలిసారు. జిల్లా సంక్షేమ అధికారిణిగా వచ్చిన కేవీ కృష్ణవేణి బాధ్యలు చేపట్టారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్‌ను కలిపి పుష్పగుచాలను అందజేశారు. చీఫ్ ప్లానింగ్ అధికారిగా సూర్యపేట నుంచి వచ్చిన వెంకటేశ్వర్లు జిల్లా కలెక్టర్‌ను మార్యాదపూర్వకంగా కలిసి బాధ్యతలు చేపట్టారు. జిల్లా గ్రామీణాఅభివృద్ధి అధికారిగా సిఎస్ క్రిష్ణన్ బాధ్యలు చేపట్టి జిల్లా కలెక్టర్‌ను కలిశారు.

అసెంబ్లీలో ఎమ్మెల్యే ప్రసంగం పట్ల కృతజ్ఞతలు



నవతెలంగాణ-భువనగిరి రూరల్

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలలో బడ్జెట్ సమావేశాల సందర్భంగా గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం చర్చలో బుధవారం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి భువనగిరి ప్రాంత సమస్యలు అందులో ముఖ్యంగా విద్యారంగ సమస్యలు ప్రస్తావించడాన్ని స్వాగతిస్తూ సంతోషం వ్యక్తం చేస్తున్నామని భారత జాతీయ విద్యార్థి సంఘం ఎన్ ఎస్ యు ఐ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్ అన్నారు. బుధవారం భువనగిరి పట్టణంలోని రహదారి బంగ్లాలో నాయకులతో కలిసి మాట్లాడుతూ గత రెండు పర్యాయాలు భువనగిరి నుండి ప్రాతినిధ్యం వహించి శాసనసభ్యులుగా ఉన్న వారు ఎప్పుడూ కూడా అసెంబ్లీలో భువనగిరి సమస్యలు ప్రస్తావించిన దాఖలాలు లేవని, మొదటి సమావేశాలలోనే భువనగిరి ప్రాంత సమస్యలు ప్రధాన సమస్య అయినటువంటి సాగునీటి సమస్యలు, మూసి ప్రక్షాళన ఇతర సాగునీటి సమస్యలు, విద్యారంగ సమస్యల పట్ల గత ప్రభుత్వ తప్పులను, ప్రస్తుతం తీసుకోవాల్సిన చర్యలను చక్కగా ప్రస్తావించి మాట్లాడిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి భారత జాతీయ విద్యార్థి సంఘం ఎన్ ఎస్ యు ఐ యాదాద్రి భువనగిరి జిల్లా పక్షాన కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఎన్నికైన శాసనసభ్యులకు ఇచ్చే ప్రత్యేక నిధులలో 20శాతం విద్యారంగానికి పెట్టాలని సూచించడం హర్షనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సుర్వంగ చందు, భువనగిరి మండల అధ్యక్షులు భువనగిరి ఉపేందర్ గౌడ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాల్వేరు ఉపేందర్,షానూర్ లు పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి


- రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి తీగల సాగర్

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

మోడీ ప్రభుత్వ కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16న జరుగు గ్రామీణ భారత్ బందులో కార్మికులు రైతులు వ్యవసాయ కార్మికులు రాజకీయాలక తీతంగా పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి తీగల సాగర్ పులుపునిచ్చారు. బుధవారం చౌటుప్పల్ మండల కేంద్రంలో సమ్మె కరపత్రాలని విడుదల చేసి మాట్లాడారు. గత 10 సంవత్సరాలుగా కేంద్ర బీజేపీ ప్రభుత్వం దేశంలో అనుసరిస్తున్న ఆర్థిక మతతత్వ విధానాల ఫలితంగా ప్రజల జీవనాధాయం పడిపోయి పేదల సంఖ్య రోజురోజుకు అనుమంతుని తోకల పెరిగిందని ఆక్స్ ఫామ్ నివేదిక ప్ర కారంగా దేశంలో 80 కోట్ల మంది దరిద్రరేఖకు దిగువన మగ్గిపోతున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య ప్రజా సంఘాల నాయకులు జగదీష్ మల్ల మహేష్ ఎండి పాషా గంగాదేవి సైదులు బండారు నరసింహ దాసు తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు టౌన్:

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారానికి వచ్చి పది



ఆలేరుటౌన్‌లో..

సంవత్సరాలు పూర్తయిన, రైతాంగ కార్మిక వర్గ ప్రజల సమస్యలను పరిష్కరించలేదని సీఐటీయూ జిల్లా నాయకులు మొరిగాడి రమేష్ అన్నారు. ఆలేరు పట్టణంలో బుధవారం ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మె గ్రామీణ భారత్ బందును జయప్రదం చేయాలని మార్కెట్ హమాలి సంఘం కార్మికుల తో కలిసి మార్కెట్ సెక్రటరీ కి సమ్మె నోటీసు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి సంగీరాజు ,మార్కెట్ హమాలి సంఘం అధ్యక్షులు వీరబోయినకృష్ణ, కుమార్, గుజ్జ ఐలయ్య, నరసయ్య, జెట్టపాండు తదితరులు పాల్గొన్నారు.



చౌటుప్పల్ రూరల్‌లో..

ప్రజా వ్యతిరేక రాజకీయ, ఆర్థిక విధానాలను ఎండ కట్టండి

బీజేపీ మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న అత్యంత ప్రజా వ్యతిరేకమైన విధానాలను ఎండగట్టాలని, ఐఎఫ్టియు రాష్ట్ర కార్యదర్శి ఆర్ జనార్ధన్ అన్నారు. 16న దేశ వ్యాప్త పారిశ్రామిక సమ్మె గ్రామీణ భారత్ బంద్ లో ప్రజలు, రైతులు, కార్మికులు, అన్ని వర్గాల ప్రజలు పాల్గొని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని కోరారు. భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టియు) సంఘాల ఆధ్వర్యంలో గ్రామీణ బంద్ విజయవంతం కోరుతూ ఆలేరు పట్టణంలో బుధవారం ఐఎఫ్‌టియు కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం, జిల్లా సహాయ కార్యదర్శి, ఊరడి రామచంద్రు సమావేశానికి అధ్యక్షత వహించారు. జనార్ధన్ హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి రేగు శ్రీశైలం, జిల్లా కోశాధికారి కొంగరి సాయిరాం,రంగ కనకయ్య,ఓరుగంటి మైసయ్య, సుంచు ఆంజనేయులు, కుర్రి మార్కండయ్య, బీబీనగరం బాబు పాల్గొన్నారు.

రామన్నపేట:

ఈనెల16న దేశవ్యాప్త సమ్మెను పురస్కరించుకొని బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీఓకు కార్మికులు సమ్మె నోటీస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ గోరిగే సోములు, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బందెల బిక్షం, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ మండల ప్రధాన కార్యదర్శి నకిరెకంటి రాము, నాయకులు బొడ్డు రమేష్, భింపాక ప్రవీణ్, గోగు మహేష్, నకరికంటి కృష్ణ, గొర్ల నాగరాజు పాల్గొన్నారు.

రాజపేట:

కేంద్ర ప్రభుత్వ అనుసరిస్తున్న విధానాలపై ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సంయుక్త కిసాన్ మోర్చా పిలుపుమేరకు భారతదేశంలో గల రైతులందరూ నిరసన కార్యక్రమం ను విజయవంతం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం అన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లూరి రాజయ్య, రాజపేట మండలం కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి సిగుళ్ల లింగం, ఏఐటియుసి జిల్లా నాయకులు మూల పోశయ్య బొద్దుల ఆదినారాయణ ,దయ్యాల సిద్దులు ,హరినాథ్ ,రచ్చ నర్సింహలు తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి:


ఈ నెల 16న నిర్వహిస్తున్న సమ్మెలో మున్సిపల్ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు మాయ కృష్ణ విజ్ఞప్తి చేశారు. బుధవారం ఉదయం 5 గంటలకు మున్సిపల్ కార్మికుల వద్దకు చేరుకొని మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ సమ్మె నిర్వహిస్తున్నామన్నారు.

చౌటుప్పల్ రూరల్:

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ ఈనెల 16న జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎం డి ఇమ్రాన్ కార్మికులకు పిలుపునిచ్చారు. బుధవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని స్థానిక మార్కెట్ యార్డ్‌లో ఈ నెల 16వ తేదీన ఏఐటీయూసీ తో పాటు 10 జాతీయ కార్మిక సంఘాల పిలుపు మేరకు దేశవ్యాప్తంగా జరగబోయే దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ కు సంబంధించిన గోడ పత్రికలను కార్మికులతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి,ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు పిల్లి శంకర్,కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు,సిపిఐ పట్టణ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, సివిల్ సప్లై హమాలి యూనియన్ అధ్యక్షులు పాపగళ్ల శంకరయ్య, నాయకులు రామలింగయ్య, రెహ్మాన్, శ్రీకాంత్, బాబు, లింగస్వామి,మల్లేష్, నర్సింహా, ఈశ్వర్, నరేష్ పాల్గొన్నారు.

వలిగొండ:

ఈనెల 16న దేశవ్యాప్తంగా జరుగుతున్న దేశవ్యాప్త సమ్మె,గ్రామీణ బందును జయప్రదం చేయాలని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ్ల గణపతి రెడ్డి, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రాధారపు మల్లేశం లు పిలుపునిచ్చారు. బుధవారం బుధవార వలిగొండ మండల కేంద్రంలో సమ్మెకు సంబంధించిన డిమాండ్లతో కూడిన ప్రచార గోడపత్రికను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు సింగారపు వెంకటేశం, మండల నాయకులు సల్ల ఐలయ్య, కృష్ణటైల్స్ యూనియన్ మండల అధ్యక్షులు బాతరాజు శ్రీనివాస్, మండల నాయకులు బోయ యాదయ్య,కంచి అంజయ్య, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ యూనియన్ మండల కార్యదర్శి పోలేపాక లలిత, వలిగొండ పట్టణ అధ్యక్షులు ఎల్లంకి స్వామి, పోలేపాక రాములు, పల్లెర్ల శ్రీశైలం, పోలేపాక శ్రీరాములు, పరిగే లక్ష్మమ్మ, బానుసుధ పాల్గొన్నారు.



బొమ్మల రామారంలో..

బొమ్మలరామారం:

స్వామినాథన్ కమిటీ సిఫారసులను అమలు చేయాలి మద్దతు దరల గ్యారంటీ చట్టం చేయాలి పేద మధ్యతరగతి రైతులకు కేంద్రం ఒకేసారి రుణమాఫీ చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ర్యకలశ్రీశైలం అన్నారు. ఫసల్ బీమా యెజన పథకాన్ని రైతులకు ఉపయోగపడే విధంగా చేయాలి ధరణి లోఉన్న సవరించకుండా రైతులను ఆఫీస్ చుట్టూ తిప్పుతూ నారని అన్నారు.వెంటనే ధరణి సవరించాలని ఒకవేళ సవరించకపోతే ఆ రైతులను ఏకం చేసి ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్ ,నరేష్ ,రాజు ,రమేష్, బాలకృష్ణ, పున్నమ్మ, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అడిషనల్ ఎస్పీగా బి.రాములు నాయక్



నవతెలంగాణ -నల్గొండ టౌన్

నల్లగొండ జిల్లా నూతన అడిషనల్ ఎస్పీగా బి.రాములు నాయక్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఇప్పటి వరకు అడిషనల్ ఎస్పీగా సంగారెడ్డిలో పని చేస్తూ నల్లగొండ అడిషనల్ ఎస్పీగా వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో జిల్లాలో వివిధ స్థాయిలో వివిధ ప్రాంతాల్లో పనిచేసిన అనుభవం ఉన్నందున జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పని చేస్తూ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటామన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని పేర్కొన్నారు.బాధ్యతలు స్వీకరించిన అడిషనల్ ఎస్పీ ని జిల్లా పోలీస్ అధికారులు స్వాగతం పలికారు.

చండూరు తహసీల్దార్‌గా జి.దశరథ, గట్టుప్పల్ తహసీల్దార్‌గా రాములు



నవతెలంగాణ- చండూర్

చండూరు తహసీల్దార్‌గా జి. దశరథ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన చిట్యాల మండలం నుండి బదిలీపై చండూరుకు వచ్చారు. ఇక్కడ విధులు నిర్వహించిన తహసీల్దార్ రవీందర్ రెడ్డి రంగారెడ్డి జిల్లాకు బదిలీపై వెళ్లారు. గట్టుప్పల్ తహసీల్దార్‌గా కె. రాములు బాధ్యతలు స్వీకరించారు. ఈయన చందంపేట మండలం నుండి బదిలీపై గట్టుప్పల్‌కు వచ్చారు. ఇక్కడ తహసీల్దార్ లావణ్య వికారాబాద్ జిల్లాకు వెళ్లారు.

ఓటింగ్ మిషన్ల మొదటి లెవెల్ చెకింగ్ ప్రక్రియ పూర్తి

- అదనపు కలెక్టర్ సీహెచ్ ప్రియాంక

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమీపంలోని ఇవీఎం గోడౌన్‌లో జరుగుతున్న ఎలక్ట్రానిక్ యంత్రాల మొదటి లెవెల్ చెకింగ్ పూర్తయ్యిందని బుదవారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మాక్ పోల్ నిర్వహించబడుతుందని అదనపు కలెక్టర్ సీహెచ్.ప్రియాంక తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బ్యాలెట్ యూనిట్లు 2803, కంట్రోల్ యూనిట్లు 1742, వీవీపాట్లు 1848, మొదటి లెవెల్‌చెకింగ్ పూర్తి చేశామన్నారు.ఈసీఐఎల్ ఇంజనీర్ల బృందం ఆధ్వర్యంలో ఫస్ట్ లెవెల్ చెకింగ్ ప్రక్రియ బుధవారానికి ముగిసిందన్నారు.గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రజలను సమక్షంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరును ప్రయోగాత్మకంగా పరిశీలించేందుకు వీలుగా ర్యాండమ్ పద్దతిన మాక్‌పోల్ గురువారం నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల సూపరింటెండెంట్ శ్రీనివాసరాజు, డీటీ వేణు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో టిప్పర్ల విధ్వంసం..

- ఓవర్ లోడ్‌తో వాహనదారులకు తిప్పలు

నవతెలంగాణ- నార్కట్ పల్లి



కంకర మిషన్ నుంచి కంకర రాళ్ల పొడిని టిప్పర్లు ఓవర్ లోడ్ తో గ్రామాల్లో విధ్వంసం సృష్టిస్తున్నారు. టిప్పర్లపైన ఎలాంటి టార్పాలిన్లు ఏర్పాటు చేయకుండా వాహనంలో నింపాల్సిన మోతాదు కంటే ఎక్కువగా కంకర నింపడం ద్వారా రోడ్డుపై కంకర పడిపోవడము వెనుక నుంచి వచ్చే ద్విచక్ర వాహనాలకు ఇతర వాహనాల మీద కంకర పడడం ప్రమాదాలు జరుగుతున్నాయి. టిప్పర్ డ్రైవర్లు అతివేగంగా నిర్లక్ష్యంగా మండల పరిధిలోని పోతినేని పల్లె గ్రామం నుంచి అమ్మనబోలు గ్రామం వరకు నిత్యం పదుల సంఖ్యలో తిరుగుతూ వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తున్నారు. రోడ్డుపైన కంకర పడిపోవడంతో ద్విచక్ర వాహనాలు ఆ కంకర పైనుంచి వెళ్తూ రోడ్డుపై అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నాయి. తాజాగా టిప్పర్ డ్రైవర్లు అతివేగంగా నడుపుతూ మండల పరిధిలోని తొండ్లయి గ్రామంలో మూగజీవులకు ఢీ కొట్టిన సంఘటన చోటుచేసుకుంది. క్రషర్ మిల్లు యజమానులు ఎలాంటి నిబంధనలు పాటించకుండా టిప్పర్లలో లోడ్ చేయడం వల్ల కంకర పొడి గాలికి ఎగురుతూ ద్విచక్ర వాహనాల వాహనదారుల కళ్ళల్లో పడడం, ప్రమాదాల గురవుతున్నారని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దుమ్ము దూళి పడ డం వల్ల వాతావరణ కాలుష్యం నిత్యం అవుతుందని గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మైనింగ్ అధికారులు, ట్రాన్స్పోర్ట్ అధికారులు వీటిపై దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఓవర్ లోడ్ టిప్పర్లతో ప్రమాదాలు

బింగి మహేష్ యాదవ్ కాంగ్రెస్ యువజన నాయకులు



కంకర, కంకర పొడి టిప్పర్లలో ఓవర్ లోడ్ ద్వారా రాకపోకలు జరపడంతో గ్రామాల్లో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని కాంగ్రెస్ యువజన నాయకులు బింగి మహేష్ పేర్కొంటున్నారు. ఇటీవల అమ్మనబోలు, తొండ్ల యి గ్రామంలో ద్విచక్ర వాహనదారులు కిందపడి ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి టిప్పర్ల ఓవర్ రోడ్డును లోడును నియంత్రించాలి అదేవిధంగా టార్పాలిన్లు కప్పుకుని తీసుకుని వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలి.

అవుట్‌సోర్సింగ్,కాంట్రాక్ట్ ఉద్యోగులకు కనీస వేతనం రూ.26 వేలివ్వాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-సూర్యాపేట



ప్రభుత్వ వైద్యశాలలో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులకు కనీసవేతనం నెలకు రూ. 26వేలివ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.బుదవారం స్థానిక ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో నిర్వహించిన అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులు,పేషెంట్‌కేర్, స్వీపర్, సెక్యూరిటీ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రభుత్వ వైద్యశాలలో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్,కాంట్రాక్ట్ ఉద్యోగులకు కనీసవేతనాలు అమలుకు నోచుకోవడం లేదన్నారు.నిత్యావసర ధరలు విపరీతంగా పెరుగుతున్నా కష్టపడి పని చేస్తున్న కార్మికులకు ఇచ్చే రూ.10,500తో కుటుంబాలు ఎలా గడుస్తాయని ప్రశ్నించారు.సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినా పాలకులు అమలు చేయకుండా కార్పొరేట్ కంపెనీలకు మేలు చేసే విధానాలను అమలు చేస్తున్నాయని పేర్కొన్నారు.వారికి పీఎఫ్,ఈఎస్ఐలు అమలు చేయకుండా దాటవేస్తున్నారని,దీంతో కార్మికులు నష్టం వాటిల్లుతుందన్నారు.ఈనెల 16న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో నాగభూషణం, ప్రసాద్, రజియా, శ్రీను, రమణ, నాగరాణి పాల్గొన్నారు.



16న కార్మిక సమ్మె గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయండి

- జిల్లా కేంద్రంలో బైక్ ర్యాలీ

నవతెలంగాణ -నల్లగొండ టౌన్

కేంద్ర ప్రభుత్వ కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 16న జరుగు కార్మిక సమ్మె గ్రామీణ భారత్ బంద్ జయప్రదం చేయాలని ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు అంబటి సోమయ్య, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం ,బీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు గుర్రం వెంకటరెడ్డి, ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి బొమ్మిడి నగేష్ లు పిలుపునిచ్చారు . బుధవారం జాతీయ కార్మిక సంఘాల పిలుపుమేరకు 16 సమ్మెను జయప్రదం చేయాలని పెదగడియారం నుండి పాతబస్తీ, అంబేద్కర్ విగ్రహం ,ప్రకాశం బజార్, మైసయ్య సర్కిల్, బస్టాండ్, రామగిరి మీదుగా పెదగడియారం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు అయినా రైతాంగ కార్మిక వర్గ ప్రజల సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందని ఆరోపించారు. అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం 200 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిందని, అది నీటి మూటగానే మిగిలిపోయిందన్నారు.అనేక త్యాగాల తో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను తెచ్చిందని అన్నారు.16 సమ్మె సందర్భంగా పెద్దగడియారం సెంటర్లో జరుగు మహాధర్నా జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ బజిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మొహమ్మద్ మోహినుద్దీన్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, ఏఐటీయూసీ జిల్లా కోశాధికారి దొనకొండ వెంకటేశ్వర్లు, బీఆర్‌టీయూ జిల్లా సీనియర్ నాయకులు ఆర్ ఆచారి, వివిధ కార్మిక సంఘాల నాయకులు అవుట రవీందర్, అన్నిమల్ల వెంకటేశం ,పాణ్యం వెంకట్రావు, అద్దంకి నరసింహ , సలివోజు సైదాచారి ,ఆవురేశు మారయ్య, షంబిరెడ్డి, లెనిన్, పాతేపాక సహదేవులు ,లొడంగి ఉపేందర్ లతీఫ్ కార్డింగ్ రవి నాగరాజు, శోభన్ బాబు, రావుల రవికుమార్, శ్రీనివాస్, యం భిక్షం, తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ బహిరంగ సభలో కేసీఆర్ శుద్ధ అబద్ధాలు

- సీపీఐ జాతీయ కమిటీ సభ్యులు పల్లా వెంకటరెడ్డి

నవతెలంగాణ -నల్లగొండ టౌన్



పదేండ్లుగా ముఖ్యమంత్రి ఉండి నల్లగొండ జిల్లా ఏ ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయకుండా నల్గొండ జిల్లాకు తీవ్ర అన్యాయం చేసిన కేసీఆర్ నిన్న జరిగిన బహిరంగ సభలో శుద్ధ అబద్ధాలు చెప్పాడని సీపీఐ జాతీయ కమిటీ సభ్యులు, మాజీ శాసనసభ్యులు పల్లా వెంకటరెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశం లో ఆయన మాట్లాడారు. తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు కరువు కాటకాలతో ఉన్న నల్గొండ జిల్లాకు పెండింగ్ ప్రాజెక్టుల కోసం దశాబ్దాల తరబడి ఉమ్మడి రాష్ట్రంలో పోరాటాలు జరిగినాయనిపేర్కొన్నారు. ఎస్ఎల్బీసీ బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం ,నక్కలగండి ప్రాజెక్టు శంకుస్థాపన ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలోనే జరిగాయని తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ఎస్ఎల్ బీసీ పక్కన పెట్టి కనీసం ఒక్క కిలోమీటర్స్ కూడా ఈ ప్రభుత్వం పూర్తి చేయలేదని తెలిపారు. జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ ,కార్మిక వ్యతిరేక విధానాలపై ఈనెల 16న తలపెట్టిన గ్రామీణ భారత్ బంద్‌కు సిపిఐ సంపూర్ణ మద్దతు తెలుపుతుందన్నారు. ఈ సమావేశంలో ఆ సానీకటరాష్ట్ర కార్యవర్గ సభ్యులు పలా నరసింహారెడ్డి, ఉజ్జిని యాదగిరి రావు, పిదేవేందర్ రెడ్డి, లోడంగి శ్రావణ్ కుమార్,వెంకటరమణ,పబ్బు విరస్వామి,ఆర్ అంజచారి,బంటు వెంకటేశ్వర్లు, నల్పరాజు రామలింగయ్య, గురిజ రామచంద్రం, టి వెంకటేశ్వర్లు, గిరి రమ, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



మండలంలోని మందోల్లగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని సింగరాయ చెరువు గ్రామంలో ఇటీవల తనకున్న సుమారు 6,7 ఎకరాల భూమి రీజినల్ రింగ్ రోడ్డుకు పోతుందని మనస్థాపానికి గురై గుండెపోటుతో మామిడి నరసింహారెడ్డి మృతి చెందారు. మృతుని కుటుంబంలో ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. అనంతరం చౌటుప్పల్ డివిజన్ రెవెన్యూ అధికారి వి.శేఖర్ రెడ్డికి బుధవారం వినతిని అందజేసి మాట్లాడారు. వినతిని ఇచ్చినవారిలో యాదాద్రిభువనగిరి జిల్లా సిఐటియు ఉపాధ్యక్షులు ఎండి పాషా, మాజీ సర్పంచ్ బూరుగు చంద్రకళ, సప్పిడి రాఘవరెడ్డి, కొండే శ్రీశైలం, ఇట్టబోయిన శేఖర్, బాధిత కుటుంబ సభ్యులు ఉన్నారు.

ఆదిత్య పాఠశాలలో స్వపరిపాలనా దినోత్సవం



నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణంలోని ఆదిత్య పాఠశాల లో బుధవారం స్వపరిపాలనా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సుమారు 120 మంది విద్యార్థులు ఉపాధ్యాయులు గా, హోంమినిస్టర్ గా ఎస్. కే. కరిష్మా,విద్యాశాఖ మంత్రి గా జి. గీతిక, ప్రాధమిక విద్యాశాఖ మంత్రి గా పి. హర్షిత, సెకండరీ విద్యాశాఖ మంత్రి గా, తణ్మయి కుమార్. టెక్నికల్ విద్యాశాఖ మంత్రి గా పి. అపూర్వ, హెల్త్ మినిస్టర్ గా ఆర్. దుర్గ శ్రీ, రెవెన్యూ మినిస్టర్ గా ఎస్. అర్జున్ రెడ్డి,జిల్లా కలెక్టర్ గా పి. నవ్య,జాయింట్ కలెక్టర్ గా కే. జనని రెడ్డి , అడిషనల్ కలెక్టర్ గా జూబి తరుణ్ణం, ఎంమ్మెల్యే గా రిషి చరణ్, డిఈఓగా పి. కవిత, ఎంపీడీఓ గా. పి.కవిత, తహసీల్దార్‌గా జి. విఘ్నేశ్వర్ ఎంఈఓగా డి. మహిత,కరెస్పాండంట్ గా పి. అఖిలండేశ్వరి,డైరెక్టర్స్ గా, సి. ఎహెచ్. స్ఫూర్తి, ఆఫ్రా అనుమ్, యశస్వి,ప్రిన్సిపాల్ గా. ఎస్. కే సుహానా,వైస్ ప్రిన్సిపాల్ గా, జి. రిషిత,లు ఉన్నతాధికారులుగా వ్యవహరించారు. కరస్పాండెంట్ మారుతి అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ అద్భుతం గా నిర్వహించిన విద్యార్థుల ను అభినందించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపాల్ బంటు నాగరాజు, వైస్ ప్రిన్సిపాల్ కట్టా అనిత, ఉపాద్యాయిని, ఉపాధ్యాయు లు, విద్యార్థులు పాల్గొన్నారు..

నూతన అధికారులకు శుభాకాంక్షలు



- అదనపు కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన నూతన అధికారులు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ఎన్నికల బదిలీలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం నుండి బదిలీపై వచ్చిన డీఆర్‌డీఓ శాఖ అధికారిగా మదుసూదన్ రాజు, ఖమ్మం నుండి బదిలిపై వచ్చిన జెడ్పీ సీఈఓగా వీవీ.అప్పారావు,అదేవిధంగా ఖమ్మం నుండి బదిలీపై వచ్చిన జెడ్పీ డిప్యూటీ సీఈఓ శిరీష బుధవార ం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా అదనపుకలెక్టర్ లోకల్ బాడీస్ సీహెచ్.ప్రియాంకను మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్చాలు అందజేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నూతన అధికారులందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ అధికారులంతా కలిసి జిల్లా అభివృద్ధికి అహర్నిశలు కృషి చేయాలన్నారు.అర్హులైన అందరికి సంక్షేమపథకాలు అందించడం కోసం ప్రతి ఒక్కరు కష్టపడాలని సూచించారు.

టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డీఈఓకు వినతి

నవతెలంగాణ -నల్గొండ టౌన్



జిల్లాలోని కొన్ని మండలాలల్లో మండల విద్యాధికారులు ఉపాధ్యాయులకు ఇష్టారీతిన డెప్యుటేషన్లు కేటాయిస్తున్నారని వెంటనే అక్రమ డెప్యుటేషన్లను రద్దు చేయాలని టీఎస్‌యూటీఎఫ్ నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతికి వినతి పత్రం అందజేశారు.అడవిదేవులపల్లి మండలంలో ఎంపీపీ ఎస్ నుండి ఎ. శ్రీను ని కొత్తనందికొండ పాఠశాలకు, అక్కడి పాఠశాలనుండి కవితను అడవిదేవులపల్లి పాఠశాలకు పరస్పర బదిలీ చేయడం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎడ్ల సైదులు,పెరుమాళ్ళ వెంకటేశం,రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ బక్కా శ్రీనివాసచారి, జిల్లా కార్యదర్శులు మోర్తాల శ్రీనివాస్ రెడ్డి,అడావత్ చినవెంకన్నకుటుంబసంక్షేమనిధి జిల్లా కన్వీనర్ గేర నర్సింహ, అడవిదేవులపల్లి మండల అధ్యక్షప్రధాన కార్యదర్శులుపులి సత్యనారాయణ,చల్కపల్లి శ్యామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్



నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి నూతన ఎంపీడీవోగా సిహెచ్ శ్రీనివాస్ బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. కాగా ఆయనకు భువనగిరి ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, భువనగిరి ఎంపీఓ అనురాధ దేవిలు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఆయనను శాలువాతో సన్మానించారు. గతంలో ఇక్కడ పనిచేసిన నరేందర్ రెడ్డి బదిలీపై వెళ్లారు. ఈ కార్యక్రమంలో పిఆర్ ఎ ఈ ప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ సంతోష్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన డీసీసీబీ చైర్మెన్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో బుధవారం ప్రకాష్ గార్డెన్ ఆవరణలో పిఎసిఎస్ వంగపల్లి డైరెక్టర్ దూసరి కృష్ణ కుమార్తె వివాహం నిర్వహించగా, నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మెన్, తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు వైస్ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ రామచంద్రయ్య, ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ గడ్డమీద రవీందర్ గౌడ్, నరసింహ పాల్గొన్నారు.

శ్రీకృష్ణ వేణి హై స్కూల్ లో ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం

నవతెలంగాణ - నార్కట్‌పల్లి

మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామ శ్రీకృష్ణవేణి హై స్కూల్ నందు వసంత పంచమి సందర్భంగా బుధవారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పుడమి సాహితి వేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చిలుముల బాల్ రెడ్డి మాజరై మాట్లాడుతూ విద్యార్థులు స్ఫూర్తిదాయకంగా ఎదగాలని భవిష్యత్తులో మంచిగా పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలన్నారు. పాఠశాల కరస్పాండెంట్ , ట్రస్మా నల్లగొండ జిల్లా కోశాధికారి డాక్టర్ మట్ట చెన్నయ్య గౌడ్ మాట్లాడుతూ పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమానికి విచ్చేసిన పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు మా శ్రీకృష్ణవేణి స్కూల్ ఎల్లవేళలా కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మట్టా సబిత , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు .

బీఎన్ఎస్ సెక్షన్ 106 రద్దు చేయాలి

నవతెలంగాణ- నల్లగొండ టౌన్



రవాణా రంగా కార్మికులకు ప్రమాదకరమైన భారత న్యాయ సంహిత చట్టం లోని సెక్షన్ 106 ను రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నల్గొండ ఆర్టీసీ డిపో ఎస్ డబ్ల్యూ ఎఫ్ గౌరవాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య, ఎంప్లాయిస్ యూనియన్ రీజియన్ కార్యదర్శి బాసాని వెంకటయ్య, ఎస్డబ్ల్యుఎఫ్ రీజియన్ అధ్యక్షులు కందుల నరసింహులు డిమాండ్ చేశారు.బుధవారం నల్గొండ బస్టాండ్ లో కార్మిక సమ్మె- గ్రామీణ భారత్ బంద్ పోస్టర్ ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం భారతీయ శిక్షాస్మృతి నిభారత న్యాయ సంహిత - 2023 గా మార్పు చేసిందన్నారు. ఈ చట్టం 106 సెక్షన్ లో ప్రమాదాలు జరిగిన సందర్భంలో డ్రైవర్లకు క్రూరమైన నిబంధనలు విధించిందన్నారు. పెట్రోల్, డీజిల్ పై కేంద్రం ఎక్సైజ్ డ్యూటీని ,రాష్ట్ర వ్యాట్ ను తగ్గించాలని, ఆర్టీసీలో ప్రజాతంత్ర హక్కులను కల్పిస్తూ యూనియన్లను గుర్తించాలని, ఎంప్లాయిస్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు కే శ్యాంసుందర్ ,భూతం కృష్ణయ్య, నాగయ్య, వెంకటేశం, రాధా , పద్మ వి లక్ష్మణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన ఎంపీపీ

నవతెలంగాణ -కొండమల్లేపల్లి



కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన చేపూరి చెన్నయ్య మాణిక్యమ్మ గార్ల కూతురు ప్రియాంక ఎంగేజ్మెంట్ స్థానిక సాయి కృప ఫంక్షన్ హాల్ లో జరగగా ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కొండమల్లేపల్లి మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాంగ్య నాయక్, వసుకుల బక్కలయ్య, శ్రీను, కార్తీక్, ఖదీర్, సేవ, రమేష్ ,ఆంజనేయులు. తదితరులు పాల్గొన్నారు.



కట్టంగూర్ తహసీల్దార్‌గా ప్రసాద్

నవతెలంగాణ -కట్టంగూర్

కట్టంగూరు మండలం నూతన తహసీల్దార్ గా గగులోతు ప్రసాద్ బుధవారం బాధ్యతలను స్వీకరించారు. స్థానికంగా పనిచేస్తున్న డొంకెన స్వప్న తిప్పర్తి మండలానికి బదిలీ కావడంతో ఆమె స్థానంలో ప్రసాద్ భాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయనను నాయబ్ తహసిల్దార్ సుకన్య, ఆర్ఐ కుమార్ రెడ్డి, సిబ్బంది సన్మానించారు.

మున్సిపల్ కమిషనర్‌కు వీడ్కోలు సన్మానం

నవతెలంగాణ చౌటుప్పల్ రూరల్



చౌటుప్పల్ మున్సిపాలిటీ మున్సిపల్ కమిషనర్ సోలిపురం భాస్కర్‌రెడ్డి దేవరకొండకు బదిలీపై వెళుతున్న సందర్భంగా చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు బుధవారం ఘనంగా సన్మానించారు. చైర్మన్ వెన్ రెడ్డి రాజు మాట్లాడుతూ కమిషనర్ చేసినటు వంటి సేవలను కొనియాడారు. వారు అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ వారు ఇంకా ఉన్నత పదవులు అధిరోహించాలని అన్నారు. కఠినంగా ఉన్నాగాని అతను చేసే పనిలో నిబద్ధత కలిగిన వ్యక్తి అని అన్నారు. ఏదైనా పని మొదలు పెడితే ఆ పని పూర్తి చేసే వరకు నిలకడగా ఉండలేరన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు కొయ్యడ సైదులు గౌడ్,బాబా షరీఫ్,సుల్తాన్ రాజు,ఆలే నాగరాజు,బండమీది మల్లేష్ నాయకులు ఉబ్బు వెంకటయ్య,కాసర్ల శ్రీనివాస్ రెడ్డి,కామిశెట్టి భాస్కర్,సందగళ్ళ సతీష్ గౌడ్,తాడూరి పరమేష్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

డాక్టర్ ఏఎస్ రావు పరీక్షలో జయ ప్రభంజనం



నవతెలంగాణ-కోదాడరూరల్

డాక్టర్ ఏఎస్‌రావు పరీక్షలు జయ పాఠశాల విద్యార్థులు ఆలిండియాస్థాయిలో ర్యాంకులు సాధించి ప్రభంజనం సృష్టించారని కరస్పాండెంట్ జయవేణు గోపాల్ బుధవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐఐటీ ఫౌండేషన్‌కు కొలమానంగా పరిగణించబడుతున్న డాక్టర్ ఏఎస్.రావు అవార్డు కౌన్సిల్ వారు సూర్యాపేటలో నిర్వహించిన 33వ సైన్స్‌టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్ మొదటిలెవల్‌లో కోదాడకు చెందిన జయ ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థులు ఆరుగురు రెండవలెవల్‌కు అర్హత సాధించారన్నారు. జనవరి 28న జరిగిన రెండవ లెవల్ పరీక్షలో ఆలిండియా స్థాయిలో ఇద్దరు విద్యార్థులు ర్యాంకులు సాధించారన్నారు. వారిలో సీహెచ్ అక్షయ్ ఆలిండియా 14వ ర్యాంకు, పి.అక్షర మైత్రేయి ఆలిండియా 31 వ ర్యాంకులు సాధించారన్నారు..తమ అత్యుత్తమ ప్రోగ్రామ్ ద్వారా తమ విద్యార్థులు భవిష్యత్‌లో ప్రతిష్టాత్మక ఐఐటీలలో కూడా ప్రవేశాలు సాధించగలరని తెలిపారు.తమపై విశ్వాసాన్ని ఉంచి అన్ని విధాల సహకరిస్తున్న తల్లిదండ్రులకు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా అర్హత సాధించిన విద్యార్థులను, కృషి చేసిన అధ్యాపక బృందాన్ని కరస్పాండెంట్ జయ వేణుగోపాల్, డైరెక్టర్లు జెల్లాపద్మ, బింగిజ్యోతి, ప్రదానోపాధ్యాయులు చిలువేరు వేణు అభినందించారు.

కోదాడ డీఎస్పీగా మామిళ్ల శ్రీధర్

నవతెలంగాణ-కోదాడరూరల్



కోదాడ డీఎస్పీగా మామిళ్ళ శ్రీధర్ బుధవారం డీఎస్పీ కార్యాలయంలో ఉద్యోగ బాధ్యతలు బుధవారం స్వీకరించారు. నల్గొండ డీఎస్పీగా పనిచేస్తున్న ఆయన ఇటీవల బదిలీల్లో భాగంగా కోదాడకు వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న డిఎస్పి ప్రకాష్ బదిలీ పై ఆదిలాబాద్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా విష్ణుబొట్ల హరిప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. అందరి సహకారంతో డివిజన్‌లో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. కాగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన శ్రీధర్‌రెడ్డిని డివిజన్ పరిధిలోని పట్టణ సీఐ రాము, రూరలసీఐరామకృష్ణారెడ్డి, మునగాల సీఐ వీరరాఘవులు, హుజూర్‌నగర్ సీఐ చరమందరాజు, సబ్ డివిజన్ పరిధిలోని ఎస్‌ఐలు ,స్థానిక సిబ్బంది ఘనంగా సత్కరించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
గురువారం | ఫిబ్రవరి 15, 2024 | www.navatelangana.com

మాజీ ఎమ్మెల్యేపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు



నవతెలంగాణ-తిరుమలగిరి

సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ టీవీఛానల్‌లో మాట్లాడుతూ ముఖ్యమంత్రిని పరుష పదజాలంతో దుర్భాషలాడినందుకు ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తిరుమలగిరి పోలీస్‌స్టేషన్‌లో కాంగ్రెస్ మండలకమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు ఎలిసోజు నరేష్, మాజీ వైస్ఎంపీపీ సుంకర జనార్దన్, మండల నాయకులు దాచేపల్లి వెంకన్న, తిరుమణి యాదగిరి, కౌన్సిలర్ భాస్కర్, రాముగౌడ్, మాసంపల్లి మోహన్, చంటి తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన నూతన జడ్పీ సీఈవో, డిప్యూటీ సీఈఓ



నవతెలంగాణ-భువనగిరిరూరల్

జిల్లా పరిషత్ నూతన ముఖ్య కార్యనిర్వహణ అధికారిగా బాధ్యతలు చేపట్టిన ఎన్ శోభారాణి, డిప్యూటీ సిఇఓగా బాధ్యతలు చేపట్టిన డి విష్ణువర్ధన్ రెడ్డిలు బుధవారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ హనుమంతు కే జండగేని, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి వీరారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

- ఎన్నికల ఏర్పాట్లలో నిమగ్నమైన అధికారులు
- జిల్లాలో రెండు పార్లమెంట్ స్థానాలకు జరుగనున్న ఎన్నికలు
- పోలింగ్ బూత్‌ల సవరణపై దృష్టి
- అధికారుల బదిలీలపై ఎన్నికల సంఘం నజర్
- విడుదలైన తుది ఓటరు జాబితా

లోక్‌సభకు కసరత్తు షురూ..!

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు లోక్ సభ ఎన్నికల నిర్వహణకు సూర్యాపేట జిల్లా యంత్రాంగం సన్నద్ధమవుతున్నది. జిల్లాలో నల్లగొండ, భువనగిరి పార్లమెంట్‌స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో లోక్‌సభ ఎన్నికల ఏర్పాట్లను అధికారులు ముమ్మరం చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో నూతన ఓటరు నమోదు కార్యక్రమం పూర్తి చేసి ఓటరు జాబితా సిద్ధం చేశారు. ఎన్నికలసంఘం సూచనలకు అనుగుణంగా జిల్లాలోని నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలైనా హుజూర్‌నగర్, కోదాడ, సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల పరిధిలో కొత్త ఓటర్ల నమోదు, తప్పొప్పుల సవరణ, ఒక కుటుంబంలోని ఓటర్లు ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చర్యలు చేపట్టారు. లోక్‌సభ ఎన్నికలకు ఓటర్ల సంఖ్య పెరిగే అవకాశం ఉండటంతో కొత్త పోలింగ్‌కేంద్రాల ఏర్పాటుపై క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారు. ఎన్నికల నిర్వహణలో కీలక పాత్ర పోషించే ఈవీఎంల పనితీరును పరిశీలించటానికి సోమవారం నుంచి ఈనెల 14 వరకు మొదటి దశ తనిఖీలు చేపట్టారు. ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో అధికారుల బదిలీలు జరుగుతున్నాయి.

రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో..

ఈనెల 5 నుంచి ఈనెల 14 వరకు ఈవీఎంల ఫస్ట్ లెవల్ చెక్ ప్రక్రియను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించారు. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఉపయోగించిన ఈవీఎంలనే లోక్‌సభ ఎన్నికల్లో వినియోగించనున్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో



వాటి పనితీరును పరిశీలించారు. 1,867 వివి ప్యాట్స్, 2,811 బ్యాలెట్ యూనిట్లు, 1,747 కంట్రోల్ యూనిట్లరు ఎఫ్ఎల్‌సీ చేశారు. షెడ్యూల్ విడుదలైన తర్వాత ర్యాండమైజేషన్ ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేని వాటిని పోలింగ్ కేంద్రాలకు పంపిస్తారు.

ప్రతి పోలింగ్ కేంద్రంలో 1,500మంది..

ప్రతి పోలింగ్ కేంద్రంలో 1,500 మంది ఓటర్లు ఉండాలని ఎన్నికల సంఘం నిర్దేశించింది. ఈ మేరకు అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నారు. కొన్నికేంద్రాల్లో 1,500 మంది ఓటర్లకు తక్కువగా, మరికొన్ని చోట్ల అంతకుమించి ఓటర్లు ఉన్నారు. ఎక్కువ మంది ఉన్న కేంద్రాల ఓటర్లను సమీప కేంద్రంలో విలీనం చేయడమా? లేక కొత్తగా మరో కేంద్రాన్ని ప్రతిపాదించడమా? అనే విషయాన్ని అధికారులు పరిశీస్తున్నారు. ఒక కాలనీకి చెందిన ఓటర్లు వేర్వేరు పోలింగ్ కేంద్రాల పరిధిలో ఉండడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ ఇబ్బందుల దృష్ట్యా ఒక కాలనీలోని ఓటర్లందరూ ఒకే చోట ఓటు వేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కేంద్రాల్లో వసతుల లేమితోఎదురైన ఇబ్బందులు లోక్‌సభ ఎన్నికల్లో పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటున్నారు.

మూడు శాఖల అధికారుల బదిలీలపై నజర్..

లోక్‌సభ ఎన్నికల సందర్భంగా మూడు శాఖల అధికారులతో పాటు మూడేండ్లుగా జిల్లాలో విధులు నిర్వహిస్తున్న జిల్లా అధికారుల బదిలీలపై కేంద్ర ఎన్నికల సంఘం నజర్ పెట్టింది. రెవెన్యూ, పోలీస్ శాఖలతోపాటు ఆబ్కారీ శాఖ సిబ్బంది ఎన్నికల్లో కీలక బాధ్యతలు నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ మేరకు ఆయా శాఖల్లో మూడేండ్ల పాటు ఒకే చోట పనిచేస్తున్న ఉద్యోగులను బదిలీ చేయాలని ఎన్నికల సంఘం ఆదేశించింది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంలో జిల్లాలో చాలా మంది బదిలీలు జరుగగా మిగిలిన వారిని లోక్‌సభ ఎన్నికల సందర్భంగా బదిలీ చేసే అవకాశం ఉంది. ఈ బదిలీల్లో జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులకు కూడా స్థాన చలనం కలుగుతున్నది. ఈ ప్రక్రియను చేపట్టేందుకు జిల్లాలో బదిలీకి అర్హులైన వారి వివరాలను సేకరించి రాష్ట్ర అధికారులకు నివేదించగా ఇప్పటికే పలు శాఖల అధికారులకు స్థానచలనం జరిగింది.

వేగవంతంగా ఓటరుజాబితా రూపకల్పన

ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఒక దఫా ఓటరు జాబితాకు రూపకల్పన చేసిన అధికార యంత్రాంగం లోక్‌సభ ఎన్నికల వేళ మరోసారి జాబితా తయారు చేశారు. 2024 జనవరి 1 నాటికి 18 ఏండ్లు నిండిన వారు ఓటరుగా నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తూనే మార్పులు, చేర్పులకూ అవకాశం ఇచ్చారు. జనవరి 6వ తేదీన ఓటర్ల ముసాయిదా జాబితాను ప్రకటించి మరోసారి సవరణకు అవకాశమిచ్చారు. ఫిబ్రవరి 8న తుది ఓటర్లజాబితాను ప్రకటించారు. దీని ప్రకారం జిల్లాలో 9,96,823 మంది ఓటర్లు ఉన్నారు.

16 నుంచి స్వయంభూ పార్వతి సమేత సోమేశ్వర స్వామి ఉత్సవాలు ప్రారంభం



నవతెలంగాణ-పెద్దవూర

నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం తుంగతుర్తిలో ఈ నెల 16 నుంచి శ్రీ శ్రీ శ్రీ స్వయంభూ పార్వతి సమేత సోమేశ్వర స్వామి ఉత్సవాలు మూడు రోజుల పాటు వేడుకలా జరుగనున్నట్లు ఆలయ చంద్ర శేఖర శర్మ, ప్రవీణ్ కుమార్ శర్మ తెలిపారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ కాకతీయుల కాలంలో బాన్సువాడ, కోటగిరి, వర్ని ప్రాంతాలను సోమనాథుడు అనే రాజు పరిపాలించేవాడు. ఆ రాజుకు పుత్ర సంతానం లేకపోవడంతో అక్కడ ఆలయ స్థలంలో తపస్సు చేస్తుండగా శివుడు ప్రత్యక్షమై సంతాన భాగ్యం కల్పించాడట. దీంతో ఆ రాజు తనకు పుట్టిన కుమారులకు సోమేశ్వరులుగా నామకరణం చేశాడని చరిత్ర ఉంది. మూడో సోమేశ్వరుని ఆలయ పాచికలు అప్పట్లో కనిపించాయని పురాణాలు చెపుతున్నాయన్నారు. 16వతేదీన అభిషేకాలు, కుంకుమార్చన, వస్త్రాలంకరణ, గ్రామబాలుహరణ, రాత్రి 10 గంటలకు కల్యాణ మహోత్సవం,17 వ తేదిన మహా అన్నదానం,4 గంటలకు అగ్నిగుండాలు,16 నుంచి 18 వరకు జాతీయ స్థాయి మహిళలు కబడ్డీ పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ఆలయంలోప్రతి సంవత్సరం ఫిబ్రవరి లో వే డుకలు చాలా ఘనంగా జరుగుతాయని ఈ వేడుకలకు జిల్లా నుండే కాకుండా ఆంధ్రప్రదేశ్ లోని వివిధ జిల్లాలతో పాటు తెలంగాణ, మొదలగు ఇతర ప్రాంతాల నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారు.

విద్యార్థుల బంగారు భవిష్యత్ తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం



నవతెలంగాణ -మునుగోడు

విద్యార్థులకు విద్యతోపాటు అన్ని రంగాల్లోనూ బంగారు భవిష్యత్తు చూపించేందుకు ఉపాధ్యాయులు పోషించే పాత్ర కీలకమని ఎస్ ఎస్ఆర్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎం.బిక్షం గౌడ్ , కరస్పాండెంట్ అనురాధ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎస్ ఎస్ ఆర్ హైస్కూల్లో పాఠశాలలో ఏర్పాటు చేసిన స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న వయసులోనే విద్యార్థులకు ఉపాధ్యాయుల బాధ్యతలు తెలియాలన్నారు . ఈ విద్యాశాఖ మంత్రిగా జే.మాధురి , ఎమ్మెల్యేగా కే. శ్రీవర్ష, జిల్లా కలెక్టర్‌గా చోత్రకొఠారి , డీఈవోగా పిరిచల్ వినీల, ఎంఈఓ గా కే.యశశ్రీ , జెడ్పీటీసీగా పావని , పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా సాయి తేజ వ్యవహరించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రామీణ భారత్ బంద్‌కు కేవీపీఎస్ సంపూర్ణ మద్దతు

- కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున

నవతెలంగాణ- నల్గొండ టౌన్

కార్మిక, రైతుల హక్కులను కాలరాస్తున్న మోడీ ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ ఈ నెల 16న జరిగే గ్రామీణ భారత బంద్ ను కులవేక్ష వ్యతిరేక పోరాట సంఘం సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని ఆ సంఘం జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున, సహాయ కార్యదర్శిలు నరసింహ బొల్లు రవీందర్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమరయ్య భవనంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. మట్టిమనుషులపై దుర్మార్గమైన దారుణమైన అమానుష దాడిని, లాఠీ చార్జీ ,భాష వాయు గోళాలు



ప్రయోగించడానికి, ప్రజలు సామాజిక ప్రజాసంఘాల నాయకులు తీవ్రంగా ఖండించాలని తెలియజేశారు. పంజాబ్, హర్యానా, రాష్ట్రాలకు సంబంధించిన రైతాంగం తాము పండించిన పంటలకు మద్దతు ధరలు నిర్ణయించి అమలు చేయాలని, రుణ మాఫీ, పంటల భీమా వంటి విధానాలు అమలు చేసి రైతాంగాన్ని కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ ఢిల్లీ నగరంలో నిరసన తెలిపేందుకు ఢిల్లీకి చేరుకున్న మట్టిమనుషులు రైతులపై కేంద్ర ప్రభుత్వం ప్రయోగించిన నిర్బంధాన్ని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం నల్గొండ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నదన్నారు. రైతులపై నిర్బంధం ప్రయోగించడం మాని రైతు ప్రతినిధులతో చర్చలు జరిపి రైతుల న్యాయమైన కోర్కెలను పరిష్కరించవలసిందిగా కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కమిటీ డిమాండ్ చేస్తున్నదన్నారు. ఈసమావేశంలో నాయకులు సురవరం శివకుమార్, గోపి, మురళి, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో బాధ్యతలు స్వీకరించిన పలువురు అధికారులు

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

ఎన్నికల బదిలీలలో భాగంగా ఇతర జిల్లాల నుండి నల్లగొండ జిల్లాకు వచ్చిన పలువురు అధికారులు బుధవారం బాధ్యతలను స్వీకరించారు.

డీఆర్‌డీఏ పీడీగా నాగిరెడ్డి

నల్లగొండ డీఆర్‌డీఏ పీడీ గా తలప రెడ్డి నాగిరెడ్డి బుధవారం బాధ్యతలను స్వీకరించారు. సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ మండలం వేపల సింగారం గ్రామానికి చెందిన నాగిరెడ్డి 1997 గ్రూప్ 2 బ్యాచ్ కి చెందిన అధికారి. ఈవో పీఆర్ అండ్ ఆర్‌డీగా మఠంపల్లి లో తొలిసారిగా విధుల్లో నియామకం. 2001లో నారాయణపేటలోని చిలుకూరు లో ఎంపీడీవోగా, ఆ తర్వాత ఖమ్మం జిల్లా కల్లూరు మండలం ఎంపీడీవో గా, అనంతరం భువనగిరి ఎంపీడీవోగా, ఆ తర్వాత యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ డిఆర్డిఓ గా, బదిలీకి ముందు వరకు డిఆర్డిఎ పిడిగా కొనసాగారు. ప్రస్తుతం నల్లగొండ డిఆర్డిఏ పీడీగా బాధ్యతలను నిర్వర్తించనున్నారు.



డీపీఓగా కాశ మురళి

నల్లగొండ జిల్లా పంచాయతీ అధికారిగా కాశ మురళి బుధవారం బాధ్యతలను స్వీకరించారు. మహబూబ్నగర్ జిల్లాకు చెందిన డిపిఓ మురళి 1986వ సంవత్సరంలో జూనియర్ అసిస్టెంట్ గా నియామకం. నారాయణపేట జిల్లా డిపిఓగా పనిచేస్తూ నల్లగొండకు బదిలీపై వచ్చారు. కాగా గత 2011 నుండి 2018 ప్రారంభం వరకు జిల్లా పంచాయతీ కార్యాలయంలో ఏవోగా బాధ్యతలను నిర్వర్తించారు.



కందిబండ నరసింహారావు-ఐసీడీఎస్ పీడీగా

నల్లగొండ జిల్లా ఐసీడీఎస్ పీడీగా కందిబండ నరసింహారావు బుధవారం బాధ్యతలను స్వీకరించారు. ఇంతకాలం నల్లగొండ ఐసిడిఎస్ పిడి గా బాధ్యతలు నిర్వర్తించిన కృష్ణవేణి స్థానికత కారణంగా ఎన్నికల్లో బదిలీల్లో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లాకు బదిలీపై వెళ్లారు. నూతనంగా పిడిగా బాధ్యతలను స్వీకరించిన నరసింహారావు సూర్యాపేట జిల్లా మునగాల మండలానికి చెందినవారు. 1995వ సంవత్సరంలో మొదటిసారిగా జూనియర్ అసిస్టెంట్ గా మిర్యాలగూడలో నియామకం. కాగా సూర్యాపేట నుండి నల్లగొండకు బదిలీపై వచ్చారు. గతంలో నల్లగొండ జిల్లా ఐసిడిఎస్ కార్యాలయంలో 2016 నుండి 2019 వరకు సూపరింటెండెంట్ గా విధులు నిర్వహించి 2019 ఆగస్టులో సూర్యాపేట పీడీగా పదోన్నతి పై వెళ్లారు. కాగా నేడు నల్లగొండ జిల్లాకు పిడిగా వచ్చారు.



సీపీఓగా బి. మాన్యా నాయక్

నల్లగొండసీపీఓగా బి. మాన్యానాయక్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల బదిలీల్లో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా నుండి ఆయన నల్లగొండకు వచ్చారు.

16 న గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయండి : కందాల ప్రమీల

నవతెలంగాణ-నకిరేకల్

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త గ్రామీణ బంద్ ను జయప్రదం చేయాలని రైతు సంఘం రాష్ట్ర మహిళా కన్వీనర్ కందాల ప్రమీల పిలుపునిచ్చారు. నకిరేకల్ పట్టణ కేంద్రంలోని అమరవీరుల స్మారక భవనంలో బుధవారం ప్రజాసంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ప్రమీల మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం రైతు చట్టాలను వెనక్కి తీసుకొని రైతులకు కనీస మద్దతు ధరను చట్టం చేస్తానని హామీ ఇచ్చి మాట తప్పి ఈ దేశానికి అన్నం పెట్టే రైతుల మీద శత్రు దేశ సైనికుల మీద దాడి చేసిన విధంగా సైన్యం తోటి, డ్రోన్లతోటి దాడులు చేయడం దుర్మార్గమైన విషయమన్నారు. దేశంలో 70 ఏళ్ళుగా కార్మికులు సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో లేబర్ కోడ్లను తీసుకువచ్చి పెట్టుబడి దారి వర్గాలకు, కార్మికుల శ్రమను దోచి పెడుతుందన్నారు. గ్రామీణ పేదలకు ఎంతో కొంత ఉపయోగకరంగా ఉన్నటువంటి ఉపాధి హామీ పథకానికి క్రమేపి నిధులు తగ్గిస్తూ ఈ పథకాన్ని రద్దు చేసే ప్రయత్నం చేస్తుందన్నారు. మోడీ అనుసరిస్తున్న విధానాల వల్ల ఈ దేశంలోని సంపన్నుల సంపద విపరీతంగా



పెరిగిపోతోందని పేద మధ్యతరగతి ప్రజల జీవనస్థితి రోజు రోజుకు దిగజారి పోతుందని అన్నారు. అందుకే ఈ ప్రభుత్వం అనుసరిస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరిగే దేశ వ్యాప్త బంద్ లో కార్మిక, కర్షక ,ఉద్యోగ, మేధావులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు వంటెపాక వెంకటేశ్వర్లు, రైతు సంఘం నాయకులు మర్రి వెంకటయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు చింతపల్లి లూర్దు మారయ్య, సీఐటీయూ నాయకులు ఆది మల్ల సుధీర్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సాకుంట్ల నరసింహ, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

23న సంత్ సేవలాల్ జయంతి

నవతెలంగాణ -మిర్యాలగూడ

శ్రీశ్రీశ్రీ సంత్ సేవలాల్ జయంతి వేడుకలు మిర్యాలగూడ నియోజకవర్గంలో ఈనెల 23న నిర్వహించనున్నట్లు డీసీసీ కేతావత్ శంకర్ నాయక్, పార్టీ రాష్ట్ర నాయకులు దీరవత్ స్కైలాబ్ నాయక్, నియోజకవర్గ కన్వీనర్ బానవత్ రతన్ సింగ్ నాయక్ లు తెలిపారు. బుధవారం స్థానిక బంజారా భవన్ లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ బంజారాలు అతి పవిత్రంగా పూజించే సేవలాల్ జయంతి వేడుకలను వైభవంగా జరుపుకోవాల్సిన అవసరం వుందన్నారు. నియోజకవర్గంలోనీ అన్ని బంజారా, తండాలు, గూడెంల నుండి బంజారాలు తరలిరావాలని పిలుపునిచ్చారు. మిర్యాలగూడలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి బంజారా భవన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి బంజారా భవన్ లో మహాబోగ్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు. కార్యక్రమానికి జిల్లా మంత్రి,ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు హాజరు అవుతారని , ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిట్టిబాబు,రవితేజ, మాన్య నాయక్, సిద్దు నాయక్, నాగు నాయక్,రవి నాయక్, బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్,తిరుపతి, కృష్ణకాంత్, సైదులు,ఎర్ర నాయక్,శ్రీను నాయక్,రాజేష్, నెహ్రూ నాయక్, రాగుర్, మోహన్, అశోక్, గణేష్, దినేష్, క్రాంతి, బన్సీలాల్, జనార్దన్, శ్రీహరి, బాలు, తదితరులు పాల్గొన్నారు.

ఆలయం వరకు డబుల్ రోడ్డు వేయాలి

నవతెలంగాణ-బీబీనగర్

మండలంలోని పడమటి సోమారం గ్రామంలో గల శ్రీ లింగ బసవేశ్వర స్వామి ఆలయం వరకు బీటీ డబల్ రోడ్డు వేయాలని తెలంగాణ ఉద్యమ నాయకులు సామల ప్రవీణ్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ లింగ బసవేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు త్వరలో జరగనున్న నేపథ్యంలో రోడ్డు ఏర్పాటు చేయాలని అన్నారు. ఇందుకు స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తక్షణమే స్పందించి రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో రోడ్ ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు.

సీసీరోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-మద్దిరాల

మండలంలోని పోలుమళ్ళ ఎస్సీ కాలనీలో ఎమ్మెల్యే మందుల సామేల్ ఆదేశానుసారం ఎన్ఆర్ఈజీఎస్ నిధుల రూ. 10లక్షలతో నిర్మిస్తున్న సీసీరోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది ప్రజాప్రభుత్వమని, గ్రామాల అభివృద్ధికి ఈ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు ఏలేటి శ్యామ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ చిలివేరి భవాని లింగ లింగరాజు, ఎంపీటీసీ ఏలేటి మల్లారెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి గంట మల్లేష్ , గ్రామస్తులు పార్టీ సీనియర్ నాయకులు పాక అమృతమల్లి , రేస్ లింగయ్య , పాల్వాయి పరశురాం, తదితరులు పాల్గొన్నారు.

ఏఎస్.రావు పరీక్షలో జయ ప్రభంజనం

నవతెలంగాణ-సూర్యాపేట



ఐఐటీ ఫౌండేషన్‌కు కొలమానంగా పరిగణించబడుతున్న డా ఏఎస్.రావు అవార్డు కౌన్సిల్ 38వ సైన్స్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్ ఫైనల్ లెవెల్‌లో జయ ఒలంపియాడ్ స్కూల్ ప్రభంజనం సృష్టించిందని ఆ పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ తెలిపారు. బుధవారం స్థానిక పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో వేణుగోపాల్ మాట్లాడుతూ తమ పాఠశాలనుండి 10వ తరగతి షేక్ నేహ ఆలిండియా మొదటి ర్యాంకు తో పాటు 18 మంది విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించారని తెలిపారు. 10వ తరగతి నుండి షేక్ నెహ (ఆల్ ఇండియా 1వ ర్యాంకు), గుడిపాటి పవన్ 10వ ర్యాంకు, పొతుగంటి అనిరుధ్ 12వ ర్యాంకు,గోపగాని (శ్రీనిఖ 17వ ర్యాంకు,రేపాలజితేంద్ర సాయి ప్రసాద్ (28వ ర్యాంకు), గుగులోతు రామ్‌చరణ్ బి 27వ ర్యాంకు, రుద్రంగి లలిత్‌సాయి (28వ ర్యాంకు), గుత్తికొండ అభినవ్‌రెడ్డి 28వ ర్యాంకు, పనుపులేటి అక్షర మైత్రేయి (31వ ర్యాంకు)9వ తరగతి నుండి వల్లభనెని హనిని (9వ ర్యాంకు),చిత్తలూరి అక్షయ్ (14వ ర్యాంకు),రంగా నుహన్ 14వ ర్యాంకు,యలమకొండ విక్రాంత్ 27వ ర్యాంకు) సాధించారని వివరించారు. ఈ సందర్భంగా అర్హత సాధించిన విద్యార్థులను కృషి చేసిన అధ్యాపక బృందాన్ని కరస్పాండెంట్ జయ వేణుగోపాల్,డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతి అభినందించారు. తమ అత్యుత్తమ ప్రోగ్రామ్ ద్వారా తమ విద్యార్థులు భవిష్యత్‌లో ప్రతిష్టాత్మక ఐఐటీ, ఏయిమ్స్ వంటి జాతీయ విద్యాసంస్థలలో ప్రవేశాలు సాధించగలరని తెలిపారు. తమపై విశ్వాసాన్ని ఉంచి అన్ని విధాలా సహకరిస్తున్న తల్లిదండ్రులకు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

చిట్యాల తహసీల్దార్‌గా కృష్ణ



నవతెలంగాణ-చిట్యాలటౌన్

జనరల్ ఎలక్షన్ బదిలీలలో భాగంగాచిట్యాల మండలం నూతనతహసిల్దార్ గా జి కృష్ణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ పని చేసిన జీ దశరథ చండూరు తాసిల్దార్ గా బదిలీపై వెళ్లారు.

టీఎస్ఎస్ పీడీసీఎల్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

టీఎస్ఎస్ పీడీసీఎల్ క్యాలెండర్‌ను బుధవారం స్థానిక డి ఈ కార్యాలయంలో



ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు భాస్కర్ , డీఈ విద్యాసాగర్ రావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎడి సైదులు, టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి, ఆ సంఘం డివిజన్ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్ ,రాష్ట్ర ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి సైదులు, సెక్రెటరీ సంతోష్, యాదయ్య, కే .పాండు, వెంకటేష్, కృష్ణ ,రాజు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ షాపును తనిఖీ చేసిన కౌన్సిలర్

నవతెలంగాణ-చిట్యాలటౌన్

పట్టణకేంద్రంలోని తొమ్మిదో వార్డులోని రేషన్ షాపును కౌన్సిలర్ బెల్లిసత్తయ్య తనిఖీ చేశారు. నిత్యావసర సరుకులు సరిగా పంపిణీ చేస్తున్నారా లేదా అని పరిశీలించారు. అదేవిధంగా రేషన్ షాప్ లో గల ఈ కేవైసీ కేంద్రాన్ని కూడా పరిశీలించి రేషన్ డీలర్ నుండి వివరాలు తెలుసుకున్నారు.



ఈ కార్యక్రమంలో నర్రా బిక్షం రెడ్డి తోల్పనూరు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు నిర్మాణపనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-కోదాడరూరల్

మండలపరిధిలోని రెడ్లకుంట గ్రామంలో ఎన్ఆర్‌జీఎస్ నిధులు రూ.5లక్షల



వ్యయంతో నిర్మించనున్న సీసీరోడ్డు నిర్మాణపనులకు మల్లెలరాణి బ్రహ్మయ్య శంకు స్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కృష్ణకుమారిశేషు, మండల అధ్యక్షులు వరప్రసాద్‌రెడ్డి, గ్రామ కాంగ్రెస్ నాయకులు కనగాల నాగేశ్వర్‌రావు, మల్లెల రోశయ్య, కార్యదర్శి కొల్లు నాగలక్ష్మి, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీలో రైతులపై లాఠీచార్జిని ఖండించండి

నవతెలంగాణ-నూతనకల్

రైతన్న సమస్యలను పరిష్కరించాలని, మూడు నల్లచట్టాలను రద్దు చేయాలని కోరుతూ నిన్న ఢిల్లీలో ర్యాలీ చేస్తున్న రైతులపై బీజేపీ ప్రభుత్వ ధమన కాండను ప్రజలు ప్రజాస్వామికవాదులు, మేధావులు ఖండించాలని పీడీఎస్‌యూ డివిజన్ కార్యదర్శి పిడమర్తి భరత్ అన్నారు.బుధవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.నూతన జాతీయ విద్యా విధానాన్ని వెనక్కు తీసుకోవాలని,మోడీ ప్రభుత్వ కార్పొరేట్ విధానాలను వ్యతిరేకిస్తూ, రైతాంగ,కార్మికసంఘాల డిమాండ్లను నెరవేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

నేడు అష్టలక్ష్మి ఆలయ వార్షికోత్సవ వేడుకలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణంలోని రైల్వే కాలనీ శ్రీ సాయి దత్త ఆశ్రమంలోని శ్రీ అష్టలక్ష్మి ఆలయ గురువారం నిర్వహిస్తున్నట్టు ఆలయ అధ్యక్ష కార్యదర్శులు గుండ శ్రీనివాస్ గుడుగుంట్ల నరేందర్ తెలిపారు.జిల్లాలోనే మొదటిసారిగా మిర్యాలగూడలో ఆలయాన్ని నిర్మించామన్నారు. ఉదయం 9 గంటలకు శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి స్వామివార్ల వార్షిక కళ్యాణ వేడుకలు నిర్వహిస్తామని మధ్యాహ్నం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశామని తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

సరస్వతి దేవాలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-నకిరేకల్

వసంత పంచమి సందర్భంగా నకిరేకల్ వాసవి క్లబ్ కపుల్స్ ఆధ్వర్యంలో అడ్లూరు గ్రామంలోని శ్రీ గాన వీణ నృత్య సరస్వతి దేవాలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యక్షులు గుండా నరేందర్ , కార్యదర్శి వీర వెళ్లి రఘునాథ్, రాగ కవిత, కోశాధికారి బచ్చు శ్రీనివాస్, మీలా సత్య నారాయణ, కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.



16న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

నవతెలంగాణ-తుంగతుర్తి

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 16వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మెను,గ్రామీణ బంద్ లను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బుర్ర శ్రీనివాసు, ఏఐటీయూ జిల్లా నాయకులు రాజారాం, శ్యాంసుందర్ ప్రగతిశీల జిల్లా రైతు సంఘం



హుజూర్‌నగర్‌లో..

అధ్యక్షుడు పేర్ల నాగయ్యలు కోరారు. బుధవారం తుంగతుర్తి నియోజకవర్గకేంద్రంలో బంద్‌ను జయప్రదం చేయాలని బైక్‌ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో ఉన్న సంపదను కొద్దిమంది చేతుల్లో పెట్టి ఎక్కువ శాతం ఉన్న పేద మధ్యతరగతి వర్గాలకు అన్యాయం చేస్తున్న బీజేపీ ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలని కోరారు..ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా నాయకుడు పల్లా సుదర్శన్, విష్ణుమూర్తి, దుర్గయ్య,గొడ్డలి నర్సయ్య నాగరాజు, పరుశరాం,వెంకటేష్ పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌టౌన్ : అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మికుల హక్కులను కాపాడుకునేందుకు మరో పోరాటానికి సిద్ధం కావాలని సీఐటీయూ అనుబంధ భవన నిర్మాణ కార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్యగౌడ్ అన్నారు. పట్టణంలో నిర్మాణ రంగ కార్మికులు పనిచేసే ప్రదేశాలలో సమ్మె కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి షేక్ ముస్తఫా, పట్టణఅధ్యక్షులు శీలం వేణు, ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి వెంకన్న, సభ్యులు కొమరరాజు, ఐయితగాని నాగేశ్వరరావు, ఉపేందర్, వెంకన్న, సైదులు, శ్రీను, లక్ష్మీ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

చింతలపాలెం : దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యవర్గ సభ్యులు వట్టెపు సైదులు కోరారు. మండలపరిధిలోని దొండపాడు గ్రామంలో నిర్వహించిన సీఐటీయూ సమావేశంలో ఆయన మాట్లాడారు. జువారి పరిశ్రమ కార్మికులతో ఈనెల 16న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మికులను కోరారు. దొండపాడు గ్రామ పంచాయతీ కార్యదర్శి సైదులుకు సమ్మె నోటీస్ అందజేశారు. ఈకార్యక్రమంలో ఆ యూనియన్ నాయకులు సీతారాంరెడ్డి, వెంకయ్య, శౌరి, కాశయ్య పాల్గొన్నారు.

చిలుకూరు : ఈనెల 16న జరిగే దేశవ్యాప్త బంద్‌ను విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జే.నర్సింహారావు కోరారు.



తుంగతుర్తిలో...

మండలంలోని మాధవగూడెం, కొండాపురం, బేతవోలు గ్రామాల్లో సమ్మె విజయవంతం కోసం కరపత్రాలు పంపిణీ చేసి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నాగాటి చిన్నరాములు, వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నారసాని వెంకటేశ్వర్లు ,మాతంగి నాగరాజు, కొండాపురం ఉపసర్పంచ్ యాదాల వీరస్వామి,ఎస్‌కె.మైబెల్లి, గద్దపాటి కిరణ్,లింగయ్య,పిల్లి వీరమల్లు పాల్గొన్నారు.

కోదాడరూరల్ : ప్రభుత్వ రంగ సంస్థలు



చిలుకూరులో..

ప్రైవేటుపరం చేస్తున్న బీజేపీ ప్రభుత్వానికి కార్మిక వర్గం తగిన బుద్ధి చెబుతుందని రైతు కూలీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒక్కవంతుల కోటేశ్వరావు కార్మికులకు పిలుపునిచ్చారు.పట్టణంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో అఖిల పక్ష పార్టీల సమావేశం ఎం.ముత్యాలు అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కార్యదర్శి మేకల శ్రీనివాస్, కాంగ్రెస్ పట్టణ కార్యదర్శి పాలూరు సత్యనారాయణ ,టిఆర్ఎస్ టి యు జిల్లా కార్యదర్శి షేక్‌నయీమ్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి దొడ్డ వెంకటయ్య, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేవరం వెంకటరెడ్డి, సీపీఐ పట్టణ కార్యదర్శి షేక్ లత్తు, ఏఐకేఎం ఎస్ జిల్లా అధ్యక్షులు పి లక్ష్మయ్య, రైతు సంగం జిల్లా నాయకులు ఏనుగుల వీరాంజనేయులు, అలుగుబెల్లి సత్యనారాయణ ఐఎఫ్‌టీయూ నాయకులు వెంకన్నఅనంతరామయ్య తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : ఈనెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షుడు కడెం లింగయ్య కోరారు.మండలకేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతు కార్మిక, విద్యా, వైద్యపరమైన వాటిలో నిర్లక్ష్యం చేస్తూ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న మోడీ ప్రభుత్వాన్ని మెడలు వంచి రానున్న కాలంలో సాగనంపాలని కోరారు.ఈ సమావేశంలో సీపీఐ నాయకులు యాదగిరి, పీడీఎస్‌యూ నాయకులు సురేశ్, ఎంసీపీఐ నాయకులు నలుగురి రమేశ్, సీఐటీయూ నాయకులు ప్రకాష్ పాల్గొన్నారు.



ఐఐటీ జేఈఈ మెయిన్స్‌లో సత్తా చాటిన తేజ విద్యార్థి

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణ పరిధిలోని తేజ విద్యాలయలో 2021-22 పదవ తరగతి చదివిన ఉస్తెల ప్రశాంత్‌రెడ్డి ప్రకటించిన ఐఐటీ జేఈఈ మెయిన్స్ లో పరీక్షలో 99.41 పర్సెంటైల్ సాధించాడని ప్రిన్సిపాల్ రమాదేవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. హుజూర్‌నగర్ మండలం అమరవరం గ్రామం చెందిన ప్రశాంత్‌రెడ్డి తల్లిదండ్రులది వ్యవసాయ కుటుంబ నేపథ్యం.4వ తరగతి నుంచి 10వ తరగతి వరకు తేజ విద్యాలయ పాఠశాల హస్టల్‌లో ఉండి చదువుకున్నాడు. పాఠశాల స్థాయిలో కేంద్ర క్రీడలు, యువ మంత్రిత్వ శాఖ 2021 లో నిర్వహించిన ఫిట్ ఇండియా క్విజ్ లో రాష్ట్రస్థాయి విజేతగా నిలిచాడు. ఫుట్‌బాల్ తనకు ఇష్టమైన ఆట ఆడుతూ పాడుతూ ఐఐటి జేఈఈ మెయిన్స్‌లో ప్రతిభ చూపాడు . విద్యార్థులు బాల్యాన్ని ఆస్వాదిస్తూ కూడా తమకు ఇష్టమైన రంగాలలో రాణించ వచ్చని దానికి ప్రశాంత రెడ్డి ఉదాహరణ అని ప్రిన్సిపల్ రమాదేవి తెలిపారు. ఐఐటి పేరు మీద ఎందరో పిల్లలకు బాల్యం లేకుండా చేస్తున్న పాఠశాలలకు ఇది కనువిప్పు అని పేర్కొన్నారు.

సాధిక్ అలీ మృతికి నివాళి

నవ తెలంగాణ -నకిరేకల్

పట్టణంలోని రహమత్ నగర్ చెందిన ఎక్సైజ్ సీఐ సాధిక్ అలీ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. బుధవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ద్దైద రవీందర్ ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

ఇండ్లను తొలగిస్తూ ప్రజలను ఇబ్బందులు పెడుతుండ్రు

నవతెలంగాణ-చింతలపాలెం

ఇండ్లలను తొలగిస్తు, ప్రజలను తీవ్రంగా ఇబ్బందులు పెడుతున్నారని బహుజన్ సమాజ్ పార్టీ హుజూర్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి రాపోలు నవీన్‌కుమార్ అన్నారు. మండలపరిధిలోని నెమలిపురి గ్రామ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న ఫుడ్ ప్రొసెసింగ్ యూనిట్‌ను ఆయన బుధవారం సందర్శించారు.అనంతరం మాట్లాడుతూ ఈ భూమి కొంత కాలంగా వజినేపల్లి, నెమలిపురి రెండు గ్రామాల సరిహద్దు వివాదం కలిగి ఉన్న భూమని, ఇట్టి భూమి మీద గౌరవ హైకోర్టు వారు జస్టిస్ టి.అమర్‌నాథ్‌గౌడ్ కేసు నెంబర్ 29322/2018లో ఇచ్చిన తీర్పు ప్రకారంవజినేపల్లి గ్రామ సర్వే నెంబర్ 52లో 1956 ఖాస్రా రెవెన్యూ రికార్డు ప్రకారం కేవలం 29 ఎకరాల 30గుంటలు మాత్రమే ఉందన్నారు. కానీ తరువాత రెవెన్యూ రికార్డుల్లో తప్పుడు రికార్డు సృష్టించి, అదనంగా 600ఎకరాల భూమిని రికార్డుల్లో చేర్చి మొత్తం 635 ఎకరాలుగా నమోదు చేశారన్నారు. కానీ సర్వే నెంబర్ 52లో కేవలం 29 ఎకరాల 30 గుంటలు మాత్రమేనని కోర్టు తేల్చి చెప్పిందన్నారు. ప్రస్తుతం ఫుడ్ ప్రొసెసింగ్ యూనిట్ కంపెనీ నిర్మిస్తున్న స్థలం సర్వే నెంబర్ 52గా చెబుతున్నారు. అలాగే గౌరవ హైకోర్టు వారు నెమలిపురి గ్రామ పారెస్టు బ్లాక్ (సర్వే నెంబర్ 318) మ్తొత్తం భూమి 1389 ఎకరాలు తేది.14-0-4-1955 గెజిట్ ప్రకారం పారెస్టు డిపార్ట్ మెంట్ (అటవీశాఖ) వారి భూమిగా తీర్పు ఇచ్చారు. ప్రస్తుతం ఫుడ్ ప్రొసెసింగ్ యూనిట్ కంపెనీ నిర్మిస్తున్న ప్రదేశం అటవీ భూమిలో ఉందన్నారు. కానీ వారు మాత్రం సర్వే నెంబర్ 52 భూమిలో నిర్మిస్తునట్లు చెబుతుండడం దారుణమన్నారు.కంపెనీ వారు ప్రస్తుతం నెమలిపురి గ్రామ ప్రజలు నివసిస్తున్న వారి య్నొక్క ఇండ్లలను తొలగిస్తు, ప్రజలను తీవ్రంగా ఇబ్బందులు పెడుతున్నారని, వారి నిర్మించుకున్న ఇండ్లను కాలి చేపిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి వారిని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింతలపాలెం మండల అధ్యక్షులు పుష్పానంద్, నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి కొండమిది నర్సింహారావు, కర్రీ సతీష్‌రెడ్డి, తకెళ్ళ నాగార్జున, వెంకటేశ్వర్లు, పోలే వెంకన్న పాల్గొన్నారు.



అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-సూర్యాపేట

నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి సహకారసంఘంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు 2020-2021లో జరిగిన అవకతవకలపై విచారణ చేపట్టి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీజేవైఎం టౌన్‌ప్రెసిడెంట్ దోసకాయల ఫణినాయుడు డిమాండ్ చేశారు. ఈవిషయమై ఆయన బుధవారం కలెక్టర్ ఆఫీస్‌లో వినతిపత్రం అందజేసిన అనంతరం మాట్లాడారు.ఈ కార్యక్ర మంలో జల్లి గణేష్, పెనుగొండ రవివర్మ, రాపర్తి హరిప్రసాద్, దంతాల భరత్‌నాయుడు, నల్లగంతులవెంకటేశ్వర్లు పాల్గొన్నారు.